తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# సూళ్లూరుపేట రైల్వేస్టేషన్‌కు మహర్దశ




సూళ్లూరుపేట, మార్చి 14 ప్రభాతవార్త

సూళ్లూరుపేటలోని రైల్వేస్టేషన్‌కు మహర్దశ పట్టనుంది. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్‌లో భాగంగా సూళ్లూరుపేట రైల్వేస్టేషన్‌ను పునర్నిర్మాణం చేసేందుకు ఎంపిక చేశారు. సదరన్ రైల్వే పరిధిలోని 15 స్టేషన్లను ఎంపిక చేయగా, అందులో సూళ్లూరుపేట రైల్వేస్టేషన్ ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఈ స్టేషన్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రాధాన్యతను బట్టి 5 కోట్ల నుంచి పది కోట్ల రూపాయలు మంజూరు చేయనున్నారు. ఇందుకు సంబంధించి టెండర్లు పిలవడం, మాస్టర్ ప్లాన్ ద్వారా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో భాగంగా అధునాతన వెయిటింగ్ హాల్స్, లిఫ్ట్, ఎక్సలేటర్ సౌకర్యాలు ప్రాధాన్యతను బట్టి ఏర్పాటు చేయనున్నారు. ప్లాట్‌ఫారంల ఆధునీకరణ, దాని పైభాగాన రూఫ్‌లు, ర్యాంప్‌తో కూడిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలు, ప్రధాన ద్వారా ఆధునీకరణ, అవసరాన్ని బట్టి రెండో ప్రధాన ద్వారం అభివృద్ధి, స్టేషన్ బ్యూటిఫికేషన్ వంటి ప్రక్రియ చేపట్టేందుకు రైల్వే అధికారులు సన్నద్ధమవుతున్నారు. సూళ్లూరుపేట రైల్వేస్టేషన్‌కు మహర్దశ త్వరలో రానుండటం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బంగారు చీరలో
# ముత్యాలమ్మ అమ్మవారు

### వైభవంగా ప్రారంభం తూర్పు కనుపూరు జాతర



చిల్లకూరు మార్చి 14 ప్రభాతవార్త

చిల్లకూరు మండలంలోని తూర్పు కనుపూరు గ్రామంలో నాలుగు రోజులపాటు జరిగే ముత్యాలమ్మ అమ్మవారి జాతర మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభం అయింది. ఉదయం ముత్యాలమ్మ అమ్మవారి మూల విరాట్‌కి అభిషేకం నిర్వహించారు. అనంతరం బంగారు చీర అలంకరించి ముత్యాల మాల ధరించారు. భక్తులకు అమ్మవారు ఎంతగానో ఆకట్టుకున్నది. జాతర ప్రారంభం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పిల్లలు, పెద్దలు వెయ్యికళ్ళ కుండలు నిత్తన పెట్టుకొని మొక్కలు చెల్లించుకున్నారు. మంగళవారం రాత్రి పోలేరమ్మ ప్రతిమను కోట మండలం సిద్దవరం గ్రామంలో కుమ్మరి వెంట తయారైన పోలేరమ్మ విగ్రహాన్ని మేళతాళలాతో తీసుకొని వచ్చి బాల గురునాధస్వామి ఆలయ సమీపంలో ఓబ్బాయి మిట్ట వద్ద ఏర్పాటు చేశారు. అక్కడ పూజలు నిర్వహించిన అనంతరం ఘణాచారి సంప్రదాయబద్దంగా పోలేరమ్మను తీసుకొని వచ్చి ముత్యాలమ్మ గుడికి తూర్పున గంగమిట్ట వద్ద ఏర్పాటు చేయడం జరిగింది. సాయి ంత్రం కంచికామకోటి పీఠం మరియు టిటిడి విద్యావనులచే గొప్ప నాదస్వర కచ్చేరి భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. అదే విధంగా రాత్రి అమ్మవారు అర్ధరధరంపై కొలువు తీరి సింహవాహనం సేవ ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో 5116లు చెల్లించి పసుపు, కుంకుమ, గాజులు ప్రసాదం పొందారు. కనుపూరు గ్రామంలో పంచాయితీ కార్యదర్శులు చంద్రశేకర్, సాయిరావమ్మ ఆద్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించారు. చింతవరం వైద్యులు డాక్టర్ పాల్ జాన్సన్ ఆద్వర్యంలో తుఫాన్ షల్టర్ వద్ద ముత్యాలమ్మ గుడి, పోలేరమ్మగుడి, ఆర్‌టిసి పార్కింగ్‌లు వద్ద మెడికల్ క్యాంపులు నిర్వహించారు. ఈకార ్యక్రమాలను ఆలయ ఇనస్పెక్టర్ శ్రీలత, ఇఒ కె నవీన్‌కుమార్, అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. గూడరు డిఎస్‌పి సూర్యనారాయణరెడ్డి ఆద్వర్యంలో సిఐ దశరధరామారావు పర్యవేక్షణలో జాతరలో భారీ బందోబస్తు నిర్వహించారు. భక్తులు అదిక సంఖ్యలో వస్తారని ముందుగానే తిరుపతిజిల్లా, నెల్లూరు జిల్లాల నుండి సిఐలు 35 మంది, ఎఎస్ఎలు హెడ్‌కానిస్టేబుల్స్ 120 కానిస్టేబుల్స్ 248 మంది మహిళా పోలీసులు 40 మంది, హోంగార్డులు 72 మంది, ఫైవ్‌స్టేషన్, ఎఆర్‌సిబ్బంది, త్రీకమ్యునికేషన్ సిబ బ్బంతో బందోబస్తు నిర్వహించడం జరిగింది.

# స్ట్రాంగ్ రూమ్‌లకు బ్యాలెట్ బాక్సులు





బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలిస్తున్న దృశ్యం., స్ట్రాంగ్ రూమ్‌లకు సీల్ వేస్తున్న అధికారులు.

చిత్తూరు, మార్చి 14 ప్రభాతవార్త:

ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బ్యాలెట్ బాక్సులు పోలింగ్ అనంతరం మంగళవారం ఓట్ల లెక్కింపు కేంద్రమైన చిత్తూరు ఎస్వీసెట్(ఆర్‌విఎస్) కళాశాలకు కట్టుదిట్టమైన భద్రత నడుమ చేరుకొన్నాయి. చిత్తూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల నుండి వచ్చిన సీల్ వేసిన బ్యాలెట్ బాక్సులను అధికారులు స్ట్రాంగ్ రూమ్స్‌లో భద్రం చేశారు. ఎస్‌వి కళాశాల ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన స్పెషల్ కౌంటర్స్‌లకు తరలించిన బ్యాలెట్ బాక్సులతో పాటు పోలింగ్ స్టేషన్ల వారీగా చెక్ లిస్టు మేరకు పిఒ డైరీ, బాలెట్ పేపర్స్, అకౌంట్ పేపర్ సీల్ తదితర అంశాలను పరిశీలించి అధికారులు అనంతరం స్ట్రాంగ్ రూమ్‌లకు చేర్చారు. తరలింపు ప్రక్రియను ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్, కలెక్టర్ హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్, ట్రైనీ కలెక్టర్ మేఘస్వరూప్, అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, డిఆర్‌ఓ రాజశేఖర్, జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి, డ్వామా పిడి గంగా భవానీ, జిల్లా పంచాయతీఅధికారి లక్ష్మీ, ఆర్డీఓలు సుజన, శివయ్య, డాక్టర్ రేణుక, మురళి, కలెక్టరేట్ ఎఓ కులశేఖర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ శ్రీలేఖ, కిరణ్మయి, తహసిల్దార్లు, డిప్యూటీ తహసిల్దార్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**అభ్యర్థుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లకు సీల్**

బ్యాలెట్ బాక్సులను పూర్తి స్థాయిలో ఆర్డీఓలు, తహసిల్దార్లు, డిప్యూటీ తహసిల్దార్లు పూర్తి స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి డైరీ, పోలింగ్ మెటీరియల్‌లను సరిచూసుకొని స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. అనంతరం స్క్రూటినీ ప్రక్రియను ఉమ్మడి ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు కోన శశిధర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు భాస్కర్ కాటమనేనిల సమక్షంలో ఎన్నికల రిటర్నింగ్ అదికారి, కలెక్టర్ హరినారాయణన్ పోటీ చేసిన అభ్యర్థుల సమక్షంలో స్క్రూటినీ నిర్వహించి పూర్తి చేశారు. అనంతరం స్ట్రాంగ్ రూమ్‌లకు అభ్యర్థుల సమక్షంలో సీల్ వేశారు. అనంతరం ఎన్నికల పరిశీలకులు ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్, డిఆర్‌ఓ రాజశేఖర్, తిరుపతి డిఆర్‌ఓ శ్రీనివాసమూర్తి, జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి, ఆర్డీఓలు, తహసిల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

# తిరుపతిలో నేడు 2 పోలింగ్ కేంద్రాలలో 'రీ' పోలింగ్

## ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్



తిరుపతిరూరల్, మార్చి14 ప్రభాతవార్త:

ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు తిరుపతిలో రెండు పోలింగ్ కేంద్రాలలో రీ పోలింగ్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వెంకట రమణారెడ్డి తెలిపారు. తిరుపతిలో చిన్నబజారు వీధిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఏర్పాటు చేసిన 229 పోలింగ్ కేంద్రంలోను, సత్యనారాయణపురంలో జడ్పి హై స్కూల్లో ఏర్పాటు చేసిన 233 పోలింగ్ కేంద్రాలలో బుధవారం రీ పోలింగ్ ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని, పట్టభద్రులు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లతో ఎలక్షన్ సెల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ బ్యాలెట్ బాక్స్‌లు, బ్యాలెట్ పేపర్లు రిటర్నింగ్ అధికారి వద్ద నుండి ఎస్కార్ట్‌తో తీసుకురావాలని, ఎన్నికల తహశీల్థార్స్‌కు సూచించారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆ రెండు పాఠశాలలకు 15 సెలవు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. తిరుపతిలోని 229 పోలింగ్ కేంద్రానికి సంబంధించి 28,36వార్డులు, 233 పోలింగ్ కేంద్రానికి సంబంధించి 45,46,47,48,49 వార్డులలో ఆటోల ద్వారా ప్రచారం కల్పించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు స్లిప్‌లు అందుబాటుతో పాటు బ్యారికేడ్లు ఏర్పాటు చేసి పోలీసు బందోబస్తుతో ప్రశాంత వాతావరణంలో రీ పోలింగ్ జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్షలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కోదండరామిరెడ్డి, భాస్కర్‌నాయుడు, ఏఓ జయరాములు, ఎన్నికల తహశీల్థార్స్ పరమేశ్వరస్వామి, డి.టి.లు పవన్, విజయభాస్కర్, డి సెక్షన్ భార్గవి ఎన్నికల సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

## పటిష్ట సమాచార వ్యవస్థతో
# నిత్యం అప్రమత్తం
### అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్

చిత్తూరు, మార్చి 14 ప్రభాతవార్త:



స్పెషల్ బ్రాంచ్ పటిష్ట సమాచార వ్యవస్థతో నిత్యం మరింత అప్రమత్తంగా వుండి సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్ పేర్కొన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్ మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయం, ఏఆర్ పోలీసు విభాగం, స్పెషల్ బ్రాంచ్, డిసిఆర్బీ, ఫింగర్ ప్రింట్స్, క్లూస్ టీమ్, ఏఆర్‌ఎంటి తదితర విభాగాలకు చెందిన రికార్డులు, పోలీసు అధికారులు, సిబ్బంది పనితీరును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూకబ్జాదారులు, అరాచకశక్తులు, కిరాయి హంతకుల ముఠాల కదలికలపై స్పెషల్ బ్రాంచ్ నిఘా వేయాలన్నారు. అలాగే రాజకీయ వైరీ వర్గాలు, రాజకీయ ట్రబుల్ మాంగర్స్ పట్ల దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే ఆసాంఘీక శక్తులు, చట్ట వ్యతిరేక కార్యకలాపాల సమాచార సేకరపై దృష్టి పెట్టాలన్నారు. అలాగే రానున్న ఎన్నికలను దృష్టిలో వుంచుకొని జిల్లాలో సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్, రిమోట్ విలేజ్‌లను గుర్తించాలన్నారు. గ్రామాల్లో ఎలాంటి గొడవలు జరగకుండా ఇప్పటి నుండి చర్యలు చేపట్టాలన్నారు. ఎస్ఐ స్థాయి నుండి డిఎస్పీ స్థాయి అధికారుల వరకు గ్రామాలకు వెళ్ళి అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే డిఎస్పీలు, ఇన్స్‌పెక్టర్లు వారి పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బందితో క్రైమ్ మీటింగ్స్ పెట్టుకొని ఎప్పటికప్పుడు ఎస్పీ కార్యాలయంకు ప్రొసీడింగ్స్ పంపాలన్నారు. అలాగే సిసిటిఎన్ఎస్‌లో వివరాలను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. సైబర్ నేరాల్లో పురోగతి సాధించాలన్నారు. ప్రజల్లో సైబర్ నేరాల పట్ల మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం వుందన్నారు. మహిళా పోలీసులను సమన్వయం చేసుకొని మహిళలపై నేరాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రిశాంత్‌రెడ్డి, జిల్లా పోలీసు అధికారులు, డిఎస్పీలు పాల్గొన్నారు.

# పిల్లలకు అల్బెండోజల్ మాత్రలు ఇవ్వాలి
### కలెక్టర్ వెంకటరమణారెడ్డి



తిరుపతిరూరల్, మార్చి14 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ నులిపురుగుల నిర్మూళన దినాన్ని 2023ను వైద్యఆరోగ్య శాఖ, రాష్ట్రీయ బాల స్వాస్త్య కార్యక్రమం కింద నేడు జిల్లాలోని 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల పిల్లలందరికి మొదటి విడత అల్బెండోజల్ 400 ఎం.జి. మాత్రలు శాతం పంపిణి చేసి, నులిపురుగుల నివారించాలని కలెక్టర్ వెంకటరమణారెడ్డి సూచించారు. మంగళవారం మధ్యాహ్నం ఎంజిఎం పాఠశాలలో ఏర్పాటు చేసిన జాతీయ నులిపురుగుల నిర్మూళన కార్యక్రమంలో కలెక్టరు పాల్గొని మాట్లాడుతూ ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కేంద్రంలో గల పిల్లలకు, ప్రాథమికోన్నత పాఠశాలలోని పిల్లలకు ఏఎన్ఎంల ద్వారా, ఉన్నత పాఠశాల, రెసిడెన్సియల్ అశ్రమ, మోడల్ స్కూల్, కెజివివీ, గురుకుల, మైనార్టీ పాఠశాలలోని పిల్లలు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మగ, ఆడ ఆరోగ్య పర్యవేక్షుల ద్వారా మధ్యాహ్నం భోజనం తర్వాత 1 సంవత్సరం నుండి 2సంవత్సరాల పిల్లలకు అల్బెండోజోల్ 400 ఎం.జి.లో సగ భాగం మాత్ర, 2 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు అల్బెండోజోల్ 400 ఎం.జి. మాత్ర చరిస్తూ మిగేలా అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యధికారి డాక్టర్ శ్రీహరి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి శాంతకుమారి, డిప్యూటీ డియంహెచ్‌ఓ అరుణ సులోచన, ఆర్‌బికే అధికారి డాక్టర్ హరినాధ్, మునిసిఫల్ హెల్త్ ఆఫీసర్ హరికృష్ణ, విద్యాశాఖ కో-ఆర్డినేటర్ కిషోర్, వివి పట్టణ ఆరోగ్య కేంద్రాల ఆరోగ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదిపరీక్ష కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు నిషేధం
### తాజాగా కీలక ఆదేశాలు జారీ

తిరుపతి (విద్య), మార్చి 14, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ ఏఫ్రిల్ 3 నుంచి 18వ తేది వరకు టెన్త్ ఎగ్జామ్స్‌ను నిర్వహించనున్నట్లు ఇప్పటికే అధికారులు షెడ్యుల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పరీక్షల విభాగం తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది. పరీక్ష కేంద్రాల్లోని సెల్ ఫోన్‌ను తీసుకెళ్లడాన్ని నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. చీఫ్ అబ్జర్వర్లు, డిపార్మెంట్ అధికారులు, ఇన్విజిలేటర్లు సైతం ఎగ్జామ్ సెంటర్లలోకి సెల్ ఫోన్లను తీసుకెళ్లకూడదని అధికారులు స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా సెల్ ఫోన్లను ఎగ్జామ్ సెంటర్లలోకి తీసుకెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎగ్జామ్ సెంటర్లలోకి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించబోమని స్పష్టం చేశారు. ప్రతి రోజు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు నిర్వహించనుండగా విద్యార్థులను కేంద్రాల్లోకి ఉదయం 8.45 గంటల నుంచి 9.30 గంట వరకు అనుమతిస్తామని అధికారులు తెలిపారు. ఇంకా విద్యార్థులు ఆన్సర్లు రాసేందుకు 24 పేజీల బుక్ లెట్‌ను అందించనున్నారు. ఇది నిండిన తర్వాత అడిగే మరో 12 పేజీల బుక్ లెట్‌ను అందించనున్నారు. ఇంకా సైన్స్ పరీక్షకు 12 పేజీల బుక్ లెట్లు 2 ఇస్తారు. ఫిజికల్ సైన్స్ సబ్జెక్టుకు ఒకటి, బయోటజీకి మరో బుక్ లెట్ ఇవ్వనున్నారు.

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం
### కరెంట్ షాక్‌కు గురైన హెల్పర్

యాదమరి, మార్చి 14 ప్రభాతవార్త:

విధి నిర్వహణలో ట్రాన్స్‌కో సిబ్బంది నిర్లక్ష్యం శాఖలోనే హెల్పర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ప్రాణాలకు ముప్పు ఏర్పడే పరిస్థితి తెచ్చింది. తన పరిధిలోని గ్రామంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేదని ప్రజలు ఫిర్యాదు చేయడంతో సబ్‌స్టేషన్‌లో ఎల్‌సి తీసుకొని పోల్ ఎక్కిన హెల్పర్‌కు వున్నట్లుగా వుండి విద్యుత్ తీగల్లో కరెంటు ప్రవహించడంతో షాక్‌కు గురై కిందికి పడ్డాడు. ఈ సంఘటన మంగళవారం మండలంలోని పెదగంట్లపల్లి గ్రామ పరిసరాల్లో జరిగింది. సచివాలయ హెల్పర్ నరేష్(37)కు విద్యుత్ సరఫరా సక్రమంగా లేదని ఫిర్యాదు అందడంతో సరిచేయడానికి 12 కమ్మపల్లి సచివాలయం నుండి పెదకండ్లపల్లి గ్రామంకు వెళ్ళాడు. అక్కడ పోల్ ఎక్కి సరిచేయాల్సిన అవసరం వుండటంతో అతను జోడిచింతల సబ్‌స్టేషన్‌లో ఎల్‌సి తీసుకొని పోల్ ఎక్కి సరిచేశాడు. మళ్ళీ కిందికి దిగి సప్లై ఇవ్వాల్సిందిగా చెప్పడంతో సబ్‌స్టేషన్ నుండి సప్లై ఇచ్చారు. ఆపై మళ్ళీ సరఫరా సక్రమంగా రాకపోవడంతో మరోసారి ఎల్‌సి ఇవ్వాలని చెప్పి కరెంట్ ఆఫ్ అయిన అనంతరం పోల్ ఎక్కి వైర్లను సరిచేసే కార్యక్రమం చేపట్టాడు. ఇంతలో జోడిచింతల సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమన్వయలోపంతో కరెంటు సరఫరా ఇచ్చివేయడంతో పోల్‌పై విధులు నిర్వహిస్తున్న నరేష్‌కు ఒక్కసారిగా షాక్ తగిలి కిందపడ్డాడు. అప్పటికే స్థానికులు అతనిని చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యుల సలహా మేరకు అక్కడి నుండి వేలూరు సిఎంసి ఆసుపత్రికి నరేష్‌ను తరలించి వైద్యం చేస్తున్నారు.

## ఉష్ణోగ్రతలు
14/3/2023



- తిరుపతి 34 డిగ్రీలు
- చిత్తూరు 35 డిగ్రీలు
- కుప్పం 33 డిగ్రీలు
- శ్రీకాళహస్తి 34 డిగ్రీలు
- వెంకటగిరి 35 డిగ్రీలు
- గూడూరు 35 డిగ్రీలు

## బంగారం ధరలు
14/3/2023



22 క్యారెట్స్ 1గ్రాము రూ. 5,270

24క్యారెట్స్ 1గ్రాము రూ.5,749

## కోడిగ్రుడ్ల ధరలు
14/3/2023



కోడిగ్రుడ్డు :రూ.5.50

1 డజను: రూ.66.00

# మాషా అల్లాహ్ మహిళ స్వయం సహాయక సంఘం
# మాయాజాలం

### లక్షలు దిగమింగిన లీడర్లు- అధికారుల సహకారం.. బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం
### సభ్యులకు కోర్టు నుంచి సమన్లు .. 16వ తేది హాజరు కావాలని తాకీదు

మహిళలను ఆర్థికంగా అభివృద్ధిపరచాలనే మహోన్నత లక్ష్యంతో 2008లో 'స్వయంసహాయక సంఘాలను అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సంఘాలను ఏర్పాటు చేసి వాటిలోని సభ్యులకు ప్రభుత్వంతో పాటు బ్యాంకు రుణాలు ఇప్పించారు. అయితే కొన్ని సంఘాలు సమర్థవంతంగా పని చేస్తూ బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించి మళ్ళీ మళ్ళీ రుణాలు తీసుకుంటూ తక్కువ వడ్డీలకు రుణాలు సద్వినియోగం చేసుకుంటుండగా కొందరు గ్రూప్‌లీడర్లు సొమ్ములను స్వాహా చేసి నేడు సభ్యులందరికి కోర్టునోటీసులు రావటంతో తాము చెల్లించిన వారందరూ ఆందోళన చెందుతున్నారు. ఈ స్వాహాయాణానికి సంబంధించి పరిశీలిస్తే గతంలో ప్రభుత్వం 'పసుపు కుంకుమలకు వేసిన రూ.2లక్షల రూపాయలు కూడా సభ్యుల సంతకాలు లేకుండా ఇద్దరు లీడర్లు దిగమింగారు. మరి బ్యాంకు అధికారులు సభ్యుల సంతకాలను పరిశీలించకుండా సొమ్ములు ఇచ్చారంటే వారి నిర్లక్ష్యం అర్థమౌతుంది. ఇక ఈ తతంగాన్ని కప్పిపుచ్చుకోవటానికి మూడురోజులుగా మున్సిపల్ అధికారులు పడుతున్న ఆరాటం అంతా ఇంతా కాదు. సభ్యులను బ్యాంకు వద్దకు తీసుకెళ్ళినట్లు సమాచారం

శ్రీకాళహస్తి, మార్చి 14 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో 2008లో అప్పటి ప్రభుత్వం స్వయంసహాయక సంఘాలను ఏర్పాటు చేసారు. మహిళలందరిని సమీకరించి సంఘంగా ఏర్పాటు చేసి వారికి బ్యాంకు రుణాలు ఇవ్వటానికి ప్రణాళిక రూపొందించారు. ఈ మేరకు శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో 1250 సంఘాలను ఏర్పాటు చేసారు. వీటికి బ్యాంకుల ద్వారా సుమారు రూ.10కోట్లు రుణాలు ఇప్పించారు. సామాజిక, సంక్షేమ కార్యక్రమాలు ఆ ప్రభుత్వంలో స్వయంసహాక సంఘాల ద్వారా నిర్వహించే వారు. అయితే ఈ సంఘాలు ఎంతో సమర్థవంతంగా పని చేసాయి. తక్కువ వడ్డిలతో బ్యాంకుల ద్వారా రుణాలు సేకరించి తిరిగి చెల్లించారు. అయితే కొన్ని సంఘాలు మాత్రం సభ్యులు కట్టిన సొమ్ములను దిగమింగారు. దాంతో బ్యాంకులు వసూళ్ళకు ప్రయత్నించి ప్రయత్నించి చివరకు కోర్టును ఆశ్రయించారు. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి పురపాలకసంఘ పరిధిలోని సంతమైదానంలోని 'మాషాఅల్లాహ్' స్వయంసహాయక సంఘం నిర్వీర్యమైంది. ఈ సంఘానికి పర్యవేక్షించాల్సిన ఆర్‌పి లేదు. సభ్యులే పర్యవేక్షించుకుంటున్నారు. ఈ సంఘానికి సంబంధించిన రూ.4లక్షల వసూలు కోసం బ్యాంకు కోర్టును ఆశ్రయించింది. శుక్రవారం పదిమందికి కోర్టు ఈ నెల 16న కోర్టులో హాజరు కావాలని సమన్లు జారి చేసింది. దాంతో సమన్లు అందు కున్న వారు లబోదిబో అంటున్నారు. తాము తిరిగి చెల్లించినప్పటికి మళ్ళీ ఇదేమి ఖర్మ అంటూ వాపోతున్నారు.

**ఎన్నో సార్లు బ్యాంకుకు రమ్మంటే రాకుండా . . .**

సంతమైదానం వద్ద ఉన్న మాషాఅల్లాహ్ స్వయంసహాయక సంఘానికి సంబంధించిన వివాదానికి సంబంధించి సభ్యులు ఎన్నో సార్లు లీడర్లుగా ఉన్న వారిని బ్యాంకుకు వచ్చి పరిష్కరించమని కోరి నా పట్టించుకోలేదు. దాంతో బ్యాంకు ఇచ్చిన సొమ్ములను వసూలు చేసుకొనుటకు ప్రయత్నించారు.

**అధికారుల వివరణ:**

శ్రీకాళహస్తిలో స్వయంసహాయక సంఘాల తీరు తెన్నులను గురించి సంబంధిత అధికారి ప్రసాద్‌ను వివరణ కోరగా శ్రీకాళహస్తిలోని స్వయంసహాయక సంఘాలకు సంబందించి నిర్వహణ చక్కగా ఉందన్నారు. అయితే కొన్ని సంఘాల్లో మాత్రం కొంత ఇబ్బందిగా ఉందన్నారు. వారికి పలుమార్లు హెచ్చరించినా పట్టించు కోలేదన్నారు. చట్టపరిధిలో చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో దొంగ ఓట్లు వేయించడం సిగ్గుచేటు

- తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం

కుప్పంరూరల్, మార్చి 14 ప్రభాతవార్త

శాసనమండలి ఎన్నికల్లో అధికార పార్టీ పలుచోట్ల దొంగ ఓట్లు వేయించడం సిగ్గుచేటు అని కుప్పం తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. మంగళవారం కుప్పం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.పదవ తరగతి చదివిన వారికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేలా అధికార పార్టీ నేతలు చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయన్నారు. ఎన్నికల్లో తమ పార్టీ ఒక్కరూపాయి కూడా ఖర్చు చేయలేదని ఓటర్లే స్వచ్ఛందంగా చంద్రబాబుపై నమ్మకంతో వచ్చి తెదేపా మద్దతుదారులకు ఓట్లు వేశారన్నారు. గతంతో పోల్చితే కుప్పంలో ఓట్ల శాతం పెరగడం



తమకు కలిసి వస్తుందన్నారు. 86శాతం ఓట్లు పోలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు తమ పార్టీ కేడర్ కష్టపడి పనిచేసిందన్నారు. వచ్చే ఎన్నికల నాటికి కుప్పంలో 15వేల మంది పట్టభద్రుల ఓటర్లు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. కుప్పంలో ఎన్నికలను అధికారులు నిజాయితీతో నిర్వహించారని పోలీసు శాఖ సైతం ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పనిచేసిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు సెమీఫైనల్స్ అని తాము ఫైనల్ కూడా గెలుస్తామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాపాకు ఎదురుదెబ్బ తగలడం ఖాయమన్నారు. సమావేశంలో రాష్ట్ర నేత గోపీనాథ్, నేతలు రాజ్‌కుమార్, ప్రేమ్‌కుమార్, విశ్వనాథనాయుడు, బాబునాయుడు, డా॥ వెంకటేష్, సత్యేంద్రశేఖర్, శాంతారాం, మునస్వామి, కౌన్సిలర్ సోమశేఖర్, త్రిలోక్, ప్రతాప్,కాణిపాకం వెంకటేష్, రామచంద్ర, రాజగోపాల్, చలపతి, వెంకటేష్,నబీ, వసంతమ్మ, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## డిపెన్స్ క్యాంటీన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

-అసిస్టెంట్ మేనేజర్ పి.శ్రీనివాసులు

చిత్తూరు రూరల్, మార్చి 14 ప్రభాతవార్త:

మాజీ సైనిక ఉద్యోగుల సౌకర్యార్థం జిల్లా కేంద్రమైన చిత్తూరులో ఏర్పాటు చేసిన క్యాంటీన్ సేవలను మాజీ సైనిక ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని క్యాంటీన్ అసిస్టెంట్ మేనేజర్ పి.శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిత్తూరు పరిసర ప్రాంతాలకు చెందిన విశ్రాంత సైనిక ఉద్యోగుల సౌకర్యార్థం జిల్లా కేంద్రమైన చిత్తూరులో క్యాంటీన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో తిరుపతి, వేలూరు తదితర ప్రాంతాలలోని క్యాంటీన్‌లకు వెళుతూ ఎనో న్ని వ్యయ ప్రయాసలకు గురవుతుండేవారని తెలిపారు. ఈనేపథ్యంలో చిత్తూరు పరిసర ప్రాంతాలకు చెందిన సైనిక ఉద్యోగులకు అందుబాటులో గత రెండేళ్ళ క్రితం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్యాంటీన్‌కు విచ్చేసే మాజీసైనిక ఉద్యోగుల సౌకర్యార్థం క్యాంటీన్ ఆవరణలో పలు వసతులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం సుమారు 1500 మంది కార్డుదారులు క్యాంటీన్ సేవలను వినియోగించుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం క్యాంటీన్‌లో రెండు కౌంటర్లు పనిచేస్తుండగా అదనంగా మరో కౌంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీనివాసులు తెలిపారు. అలాగే క్యాంటీన్‌కు వచ్చే వృద్ధులకు తమ సిబ్బంది సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. క్యాంటీన్ సేవలను మరింత మంది మాజీ సైనిక ఉద్యోగులు సద్వినియోగం చేసుకుంటే తద్వారా క్యాంటీన్ మరింత అభివృద్ధి చెందే అవకాశం వుందని అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసులు తెలిపారు.

## 5114 మందికి నులిపురుగుల మాత్రలు పంపిణీ

సదుం మార్చి 14ప్రభాతవార్త



మండల పరిదిలోని సదుం,చెరకువారిపల్లె, బూరగమంద, పాలమంద జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలతోపాటు స్థానిక గురుకుల పాఠశాల విద్యార్థులకు కూడా మంగళవారం ఆరోగ్య సిబ్బంది నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా మండలం మొత్తం 5578 మంది పిల్లలు ఉండగా వారిలో 5114 మందికి మాత్రలు మింగించారు. ఈసందర్బంగ చెరకువారిపల్లె పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ చరణ్,డాక్టర్ గిరిషాలు పలు సూచనలు సలహాలు అందజేశారు. సంవత్సరానికిరెండుసార్లు నులిపురుగుల నివారణ కొరకు మాత్రలు పంపిణీ చేస్తున్నామన్నారు. పిల్లల శారీరక ఎదుగుదలకు,మానసిక ఎదుగుదలకు,పోషకాహార లోపం, నివారణకు, రక్తహీనత నివారణకు ఈ మాత్రలు పని చేస్తాయన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య పర్యవేక్షక సిబ్బంది ఉదయభాస్కర్, నీలకంఠ, జానకి, భాగ్యలక్ష్మి,సిబ్బంది రషీద్,సర్తాజ్ పాల్గొన్నారు.

## శివాలయం హుండీ ఆదాయం రూ.2.2లక్షలు

పలమనేరు,మార్చి 14,ప్రభాతవార్త:



పలమనేరులోని శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి ఆలయం హుండీ ఆదా యం రూ.2.2లక్షలు వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. మంగళవారం పట్టణంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం,శ్రీ సత్యగంగమ్మ ఆలయాల హుండీ లెక్కింపు నిర్వహించారు.ఈ మేరకు కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం 5 నెలలకు గాను రూ.220,094 వచ్చినట్లు,శ్రీ సత్యగంగమ్మ ఆలయం హుండీ ఆదాయం 3 నెలలకు రూ.74,511లు వచ్చినట్లు ఎండో మెంట్ అధికారి శశికుమార్, ఇఓ కమలాకర్ తెలిపారు.

## అనారోగ్యంతో పంచాయితీ కార్యదర్శి రవీంద్ర మృతి

పెద్దపంచాణి,మార్చి 14,ప్రభాతవార్త:



మండలంలోని పెద్దారకుంట పంచాయితీ కార్యదర్శి రవీంద్ర (55) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు.సోమల మండలం ఆవులపల్లె గ్రామానికి చెందిన రవీంద్ర గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ విధులు నిర్వహణ సమయంలో ఆరో గ్యం క్షిణించడంతో ఆసుపత్రికి తరలించా రు.వైద్యం పొందుతు ఆయన మృతి చెందడంతో మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు.ఎంపిపి రెడ్డప్ప,మండల కన్వీనర్ బాగారెడ్డి,సర్పంచ్ భాస్కర్,సిబ్బంది ఆయన స్వగ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఎంపిడిఓ శ్రీనివాస్ విశ్వనాథ్ ప్రభుత్వం అందించే అంత్యక్రియాల ఖర్చులకు రూ.25వేలను మృతుని తండ్రికి అందజేశారు.

## యువతి అదృశ్యం

చిత్తూరు, మార్చి 14 ప్రభాతవార్త:

చిత్తూరు టుటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఓ యువతి అదృశ్యం అయ్యింది. చిత్తూరు మసీదు మిట్ట ప్రాంతంలో ఈశ్వరన్ కుటుంబం నివాసం వుంది. ఇతనికి మౌనిశ్రీ(24) కుమార్తె వుంది. ఈమె బిటెక్ వరకు చదువుకొంది. వీరికి వేలూరు రోడ్డులో కరెంటు పరికరాలు విక్రయించే షాపు వుంది. ఈ క్రమంలో స్థానికంగా ఏసి మెకానిక్‌గా పనిచేసే మణిగండన్ తమ కుమార్తె మౌనిశ్రీని తీసుకెళ్ళాడని ఈ మేరకు విచారించి న్యాయం చేయాలని ఈశ్వరన్ టుటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఎస్ఐ మల్లికార్జున్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## నులి పురుగుల నివారణతో పిల్లలకు మెరుగైన ఆరోగ్యం సాధ్యం

పలమనేరు,మార్చి 14,ప్రభాతవార్త:



నులిపురుగుల నివారణతో పిల్లలకు మెరుగైన ఆరోగ్యం సాధ్యమని మండల వైద్యాధికారిణి డా.అనూహ్య, మండల ఆరోగ్య విస్తారణాధికారి జయశంకర్ తెలిపారు. మండలంలోని పెంగరగుంట ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ఘనంగా జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్బెన్డజోల్ మాత్రలను భోజనం అనంతరం ఇవ్వలని పిల్లలుకు ఈ మాత్రలను సంవత్సరానికి 2 సార్లు ఇస్తామని తెలిపారు.కడుపులోని నులి పురుగులు,బద్దె పురుగులు,కొక్కి పురుగులు నశించి పిల్లలు ఆరోగ్య వంతులుగా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది కుసుమలత,కైరున్,అస్వని,ఆశాలు ఉమ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ అగ్నిమారెమ్మ ఉత్సవం

కుప్పంరూరల్, మార్చి 14 ప్రభాతవార్త



మున్సిపల్ పరిధి డికెపల్లి గ్రామదేవత శ్రీ అగ్నిమారెమ్మ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం ఉద యం, రాత్రిఅమ్మవారిఉత్సవంను ఊరేగించారు. ఈసం దర్భం గా అమ్మ వారికి ప్రత్యేకపూజలుచేశారు.17నకళ్యాణోత్సవం,18న రథోత్సవం, 19న అగ్నిగుండం, పుష్పపల్లకి కార్యక్రమాలు జరుగు తా యనిభక్తులుఅధికసంఖ్యలోహాజరుకావాలని నిర్వాహకులు కోరారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

శాంతిపురం, మార్చి 14 ప్రభాతవార్త



మండలంలోని ఇద్దరు వ్యక్తులను మంగళవారం 1.95 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులను జడ్పీటిసి శ్రీనివాసులు, ఎంపిపి వసుంధర కోదండరెడ్డి, కన్వీనర్ దండపాణి అందజేశారు. మండలంలోని నల్లప్పరెడ్డియూరుకు చెందిన రామనాథరెడ్డికి 1.20లక్షలు, దండికుప్పం ఇందిరా కాలనీకి చెందిన జనార్ధన్‌కు 75వేల చెక్కును అందించారు.నేతలు రఘురాంరెడ్డి, జనార్ధనరెడ్డి, చలపతి, మురుగేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆగిఉన్న లారీని ఢీకొన్న టువీలర్..

శాంతిపురం, మార్చి 14 ప్రభాతవార్త

కుప్పం - పలమనేరు జాతీయ రహదారిలో మండలంలోని మోడల్ స్కూల్ వద్ద ఆగి ఉన్న ఓ లారీని టువీలర్ ఢీకొన్న సంఘటనలో ఇద్దరు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. ఈసంఘటనకు సంబంధించి వివరాలిలా.. మండలంలోని రేగడదిన్నేపల్లికి చెందిన రూపేష్ (21), గుండిశెట్టిపల్లికి చెందిన గోపీచంద్ (21)లు టు వీలర్‌లో కుప ్పంలోని కళాశాలకు వెళ్లి తిరిగి వస్తూ ఆగి ఉన్న లారీని ఢీకొన్నారు. దీంతో తీవ్రంగా గాయపడిన వారిని స్థానికులు చికిత్స నిమిత్తం కుప్పం పిఇఎస్‌కు తరలించారు.

## ప్రతి ఒక్కరికి డీవార్మింగ్ మాత్ర - తహసిల్దారు చిట్టిబాబు

**యాదమరి, మార్చి 14 ప్రభాతవార్త:** ప్రతి ఒక చిన్నారికి డీవార్మింగ్ మాత్రను తప్పనిసరిగా వేయించాలని తహసిల్దారు చిట్టిబాబు పిలుపునిచ్చారు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం తహసిల్దారు చిట్టిబాబు యాదమరి జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డీవార్మింగ్ మాత్రలను పంపిణీ చేశారు.ఆయన మాట్లాడుతూ 0-19 సంవత్సరాల వయస్సు వారు ఈ మాత్రలను వేసుకోవాలని, చిన్నారులు మట్టిలో ఆడుకొని చేతులను శుభ్రపరచుకోకపోవడంతో మనకు తెలియకుండానే నులిపురుగులు వృద్ధి చెందుతాయన్నారు. ఈ పురుగులను నివారించడానికి డీవార్మింగ్ మాత్రలే మార్గమన్నారు.పిహెచ్‌సి డాక్టర్ సురేఖ, సిహెచ్‌ఓ లక్ష్మీనారా యణ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి మొత్తం రీపోలింగ్ జరపాలి

**చిత్తూరు, మార్చి 14 ప్రభాతవార్త:** తిరుపతిలో మొత్తం పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించాలని జిల్లా తెలుగుదేశం నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు మోహన్‌రాజ్, వెంకటేష్, సనీల్‌చౌదరి తదితరులు విలేకరులతో మాట్లాడుతూ తిరుపతి పుణ్యక్షేత్రంను ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ రక్తక్షేత్రం చేసిందని ఆరోపించారు. ఎలక్షన్ అధికారులు కేవలం రెండు పోలింగ్ బూత్‌లలో రీపోలింగ్ నిర్వహిస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీకి పోలీసులు దాసోహం అయ్యారని, ప్రజాస్వామ్యం ఆపహాస్యం చేశారన్నారు. తిరుపతిలో టెన్త్ క్లాస్ ఫెయిల్ అయిన వారిని సైతం పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో నకిలీ ఓటర్లుగా చేర్పించి అధికార పార్టీ ప్రజాస్వామ్యంను ఆపహాస్యం చేసిందన్నారు. పోలీసుల సమక్షంలో అధికార పార్టీకి చెందిన నేతలు ప్రతిపక్ష పార్టీ ఏజెంట్లపై దాడి చేసినా పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరించడం అన్యాయమన్నారు.

# రాష్ట్ర స్థాయి ఇన్స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఇద్దరు విద్యార్థులు ఎంపిక

వెదురుకుప్పం, మార్చి 14 ప్రభాతవార్త :

రాష్ట్ర స్థాయి ఇన్స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ రెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు మంగళవారం అభినందన సభ ఏర్పాటు చేసి మొమెంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న టి.డింపుల్,పేట తరుణ్ చక్రవర్తిలు రాష్ట్ర స్థాయి ఇన్స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎంపికైన్నారని తెలిపారు. ఒకే పాఠశాల నుంచి ఇద్దరు ఎంపిక కావడం,వారి ఎంపికకు కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. కాకినాడలో జరుగు ఎగ్జిబిషన్‌లో వారు పాల్గొని మెరుగైన ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావలని చూచించారు. వారి ఎంపికకు అవసపరమైన సలహాలు, చూచనలు ఇచ్చి కృషి చేసిన ఉపాధ్యాయులు గోను శ్యామల, జోత్స్నలను అభినందనలు తెలిపారు. విద్యార్థులకు మొమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళీ రెడ్డి, కమలనాభన్, గంజాం భ్రమరాంబ, విజయలక్ష్మి, ఉమామహేశ్వరి, శంకర్, బండి ప్రభాకర్



రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## ఎన్‌బికెఆర్‌లో ఎస్టాటికా 2023 సాంస్కృతిక సదస్సు

కోట, మార్చి 14 ప్రభాతవార్త

కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో ఏప్రిల్ 6న ఎస్టాటికా 2023 సాంస్కృతిక సదస్సు జరుగుతుందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి తెలిపారు. ఆ మేరకు మంగళవారం కళాశాలలోని ఈ సాంస్కృతిక సదస్సుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సాంస్కృతిక సదస్సులను కళాశాలలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న కళా నైపుణ్యాన్ని ఈ వేదికలపై ప్రదర్శిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టాటికా కన్వీనర్ వలీబాషా, అన్ని విభాగాధిపతులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

కోట, మార్చి 14 ప్రభాతవార్త

కోట మండలం చంద్రశేఖరపురం గ్రామంలో మంగళవారం ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంసిఎ శ్రీనివాసులు మాట్లాడుతూ తిరుపతి జిల్లా ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు మేనేజర్ ఆదేశాల మేరకు రైతులకు పొలాల్లో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని చెప్పారు. 20 రకాల విత్తనాలతో పచ్చిరొట్ట ఎరువులుగా వేయడం వలన పోషకాలు అభివృద్ధి చెంది జీవవైవిధ్యం ఏర్పడి పంటలకు పోషకాలు అందుతాయన్నారు. భూమిలో తేమశాతం పెరిగి పంటల దిగుబడి పెరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తిన్నెలపూడి కమిటీ సభ్యులు భాగ్యలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణతో ఆరోగ్యం

– ఓజిలి ఎంఇఓ శైలజ

ఓజిలి, మార్చి 14 ప్రభాతవార్త



నులిపురుగుల నివారణతో విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని ఓజిలి మండల విద్యాశాఖ అధికారిణి శైలజ అన్నారు. డివార్మింగ్ డే సందర్భంగా ఓజిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 186 మంది విద్యార్థులన సమావేశపరిచి పరిశుభ్రత గురించి ఎంఇఓ అవగాహన కల్పించారు. డీ వార్మింగ్ డే సందర్భంగా విద్యార్థుల చేత ఆల్‌బెండజోల్ మాత్రలు మింగించారు. ఎంఇఓ మాట్లాడుతూ నులిపురుగుల వల్ల ప్రబలే వ్యాధుల గురించి విద్యార్థులకు వివరించారు. ఆల్‌బెండజోల్ మాత్రలు మింగడం వల్ల ఆనేమియా, రక్తహీనత, బుద్ధిమాంద్యం, సోమరితనం, తదితర వాటి నుంచి కాపాడుతుందన్నారు. నులి పురుగులు ఉంటే పిల్లలు తీసుకున్న ఆహారం అవి తిని పిల్లల్లో రక్తహీనత ఏర్పడుతుందని వివరించారు. నులిపురుగుల మాత్రలను మింగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డానియల్‌రాజు, సీహెచ్‌ఓ సుబ్బరామయ్య, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## ముగ్గురు మహిళలు అరెస్టు

కోట, మార్చి 14, ప్రభాతవార్త

కోటలోని ముత్యాలమ్మ జ్యువలరీ దుకాణంలో బంగారు ఆభరణాలను కొనుగోలు చేసేందుకు వచ్చిన ముగ్గురు మహిళలు షాపు యాజమాన్యాన్ని మోసగించడంతో ఆ మేరకు కోట పోలీసులకు దుకాణాదారుడు తెలియజేసారు. దుకాణం ఎదురుగా వున్న సిసి కెమెరాలు ఆధారంగా మహిళలు దుకాణంలో 8 జతల వెండి వస్తువులను అపహరించారు. పశ్చిమ గోదావరికి చెందిన మహాలక్ష్మి, సాయిసుధ, నెల్లూరుకు చెందిన యశోధమ్మలను పోలీసులు అరెస్టు చేసారు.

## పరీక్షా కేంద్రాలు సందర్శించిన డిప్యూటీ డిఇఓ

తడ, మార్చి 14 ప్రభాతవార్త



తడ మండలంలోని 10వ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా ఉప విద్యాశాఖ అధికారి శివప్రకాష్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. స్థానిక జిల్లాపరిషత్ బాలుర, బాలికల హైస్కూళ్లను ఆయన పరిశీలించి పలు సూచనలిచ్చారు. 10వ తరగతి చదివే విద్యార్థులతో మాట్లాడారు. ఆయనతో పాటు ప్రధానోపాధ్యాయులు మల్లికార్జునరావు, నరసింహారావు పాల్గొన్నారు.

# మరో కొత్త గూడూరును ప్రజలకు అంకితం చేస్తా

## గూడూరు ఫ్లైఓవర్ నిర్మాణం కోసం అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే వెలగపల్లి

గూడూరు, మార్చి 14, ప్రభాతవార్త

గూడూరు ఫ్లై ఓవర్ నిర్మాణం కోసం ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే వరప్రసాద్ రావు చర్చించారు. గూడూరు పట్టణంలో గత 13 సంవత్సరాలు కాలంగా అసంపూర్తిగా నిలిచిపోయి ఉన్న లైవ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని తొందరగా పూర్తి చేయాల్సిందిగా వివిధ శాఖల అధికారులను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యాలయంలోని ధనంజయ రెడ్డిని కలిసి గూడూరు ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి త్వరగా నిధులను ఏర్పాటు చేసి ప్రారంభించవల్సిందిగా, ఫ్లై ఓవర్ నిర్మాణానికి కావాల్సిన అనుమతులను త్వరగా ఇప్పించవల్సిందిగా, ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చెప్పడం జరిగిందని కాబట్టి తొందరగా ఇప్పించండి అని అడగడం జరిగింది. అలాగే చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డిని కలిసి ఇదే విషయం గురించి చర్చించగా, ఆర్థిక శాఖకు సంబంధించిన సెక్రటరీ రావత్‌కి చెబుతానని చెప్పడం, రావత్‌ని కూడా కలవడం జరిగింది. ఇది వరకే జీవో విడుదల చేసినప్పటికీ కాంట్రాక్టర్లు అందుబాటులోకి రాలేకపోవడంతో, దానిని కొంచెం మార్పు చేసి కొత్త జీవో ఇవ్వవల్సిందిగా కోరారు. దానికి వారు సానుకూలంగా స్పందించి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు అయిన తర్వాత ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి కావాల్సిన అనుమతులు ఇస్తామని చెప్పడం జరిగింది. అలాగే ఆటో నగర్ విషయమై ఏపీఐఐసీ మేనేజింగ్ డైరెక్టర్‌ను కలిసి రోడ్లు విద్యుత్తు డ్రైనేజీలు పూర్తి చేయడానికి ఎస్టిమేషన్స్ మంజూరు చేశారన్నారు. ఆ పనులన్నిటికి కావాల్సిన ఎస్టిమేషన్స్ పూర్తి చేస్తే వాటిని ప్రారంభించడానికి వీలవుతుంది. అది అయిన వెంటనే మెకానిక్ దుకాణాలు, లారీలు, వివిధ రకాల ఐరన్ విడి భాగాలుకు చెందిన దుకాణాలు అక్కడ ఏర్పాటు చేసుకునేందుకు వీలుంటుంది అన్నారు. అలాగే టింబర్ డిపో కూడా అక్కడికి వెళితే చాలా బాగుంటుందన్నారు. ఆ పనులన్నీ కూడా పూర్తి చేస్తామని, ఆటో నగర్ ఏర్పాటు పూర్తి అయితే గూడూరుకి భవిష్యత్తు ఉంటుందన్నారు. అలాగే ఆటో నగర్ తొందరగా పూర్తి చేయడానికి ఏపీఐఐసి ఎండి సుజనా ఆదేశాలు ఇచ్చినప్పటికీ, తర్వాత ఏమి పనులు చేయాలని అడగడంతో, అక్కడ కావాల్సిన వసతులు అన్ని ఏర్పాటు చేయాలని దానికి కావల్సిన నిధులను



కూడా ఇచ్చేందుకు తొందరగా ఆదేశాలు ఇస్తామన్నారు. వీటన్నిటిని తొందరగా పూర్తి చేసి, ఆటో నగర్ ఏర్పాటు చేస్తే గూడూరులో ట్రాఫిక్ సమస్యలు తొలగిపోయి, లారీ రిపేర్ షాప్‌లు, ఆటో రిపేర్ షాప్‌లు, మెకానిక్ షాపులు, ఇనుముకు సంబంధించిన వ్యాపార దుకాణాలు, ప్లాస్టిక్ సంబం ధించిన దుకాణాలు అన్ని అక్కడకు వెళ్లడం జరుగుతుంది. అప్పుడు గూడూరు ప్రజల చిరకాల కోరిక ఫ్లై ఓవర్ బ్రిడ్జి, ఆటో నగర్ ఏర్పా టుతో మరో కొత్త గూడూరును, గూడూరు ప్రజలకు అంకితం చేస్తానని గూడూరు శాసనసభ్యులుడాక్టర్‌వెలగపల్లి వరప్రసాద్ రావు తెలిపారు.

## సూళ్లూరుపేట సీనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరు చేయండి

సూళ్లూరుపేట, మార్చి 14 ప్రభాతవార్త



సూళ్లూరుపేటకు సీనియర్ సివిల్ జడ్జి కోర్టును మంజూరు చేయాలని కోరుతు స్థానిక బార్ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం రాష్ట్ర హైకోర్టుజడ్జి రఘునందనరావును కలిసి వినతిపత్రం అందజేశారు. గత కొంతకాలంగా సీనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరు చేయాలంటూ బార్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చీఫ్ జడ్జి రఘునందనరావును కలిసి సత్కరించడంతో పాటు తమ వినతిని మన్నించాలని కోరారు. రఘునందనరావు నెల్లూరు జిల్లా కోర్టుకు అడ్మినిస్ట్రేటివ్ జడ్జిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. బార్ అసోసియేషన్‌కు చెందిన ప్రతినిధులు సుదర్శన్,మాలకొండయ్య, మురళి, శ్రీరాములు యాదవ్, సుధాకర్‌రెడ్డి, లక్ష్మయ్య, ధర్మప్రసాద్, రమేష్, పార్ధసారధి, ప్రేమ్‌కుమార్, ప్రసాద్, కుమరన్, నందుకుమార్ వినతిపత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

## కనుపూరు జాతరకు ప్రత్యేక బస్సులు

సూళ్లూరుపేట, మార్చి 14 ప్రభాతవార్త



సూళ్లూరుపేట ఆర్టీసీ డిపో నుంచి 14వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జరిగే చిల్లకూరు మండలం తూర్పు కనుపూరు శ్రీ ముత్యాలమ్మ జాతరకు ప్రత్యేక బస్సులను మంగళవారం ప్రారంభించారు. స్థానిక చెంగాళమ్మ దేవస్థానం వద్ద బస్సులకు పూజలు చేసి కనుపూరుకు వెళ్లే ఏర్పాట్లుచేశారు. చెంగాళమ్మ దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఆళ్ల శ్రీనివాసరెడ్డి బస్సులను ప్రారంభించి చెంగాళమ్మ తల్లి ఆశీస్సులతో మంచి కలెక్షన్లు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మల్లికార్జున, ఎన్ఎంయు నాయకులు ఎం.శేఖర్, ఎ.సుబ్రహ్మణ్యంలు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ

దొరవారిసత్రం, మార్చి 14 ప్రభాతవార్త



జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా దొరవారిసత్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు మంగళవారం ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. నులిపురుగుల వలన కలిగే అనర్థాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాలల్లోని ప్రతి విద్యార్థికి ఆల్‌బెండజోల్ మాత్రలను మింగించారు. అలాగే గ్రామాల్లోని బాలబాలికలకు కూడా ఈ మాత్రలను పంపిణీ చేసినట్లు వైద్యాధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పలు పాఠశాలలను ఎంఇఓ దారా మస్తానయ్య తనిఖీ చేశారు.

## గణిత ఒలంపియాడ్‌కు విద్యార్థుల ఎంపిక

సదుం మార్చి14ప్రభాతవార్త

స్థానికమహాత్మా జ్యోతిబా పూలేగురుకుల పాఠశాల విద్యార్థులు 49వ గణిత ఒలంపియాడ్‌లో ప్రతిభ కనపరచారు. మంగళవారం ఆపాఠశాలలో ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ ఆఫ్ మ్యాథమ్యాటిక్ టీచర్స్ ఆధ్వర్యంలో గణిత ఒలంపియాడ్‌ను నిర్వహించారు. ఇందులో 20 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయిలోప్రతిభ కనపరచారు.ఈనెల 15న గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఎస్ఆర్ఎంయూనివర్శిటీలో సత్కరించనున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

## రొంపిచెర్లలో నులిపురుగుల నివారణ దినోత్సవం

రొంపిచెర్ల,మార్చి14ప్రబాతవార్త



రొంపిచెర్ల బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాదికారి రాజా ఆద్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. మండలంలోని 19 సంవత్సరాల లోపు పిల్లలందరికి మధ్యాహ్నం భోజనం చేసినతర్వాత ఆల్బెండాజోల్ మాత్రలను మింగించారు. ఈ సందర్భంగా నులి పురుగుల నుంచి ఎలా రక్షణ పొందాలి,వ్యక్తిగత పరిశుభ్రత గురించి మండల ఆరోగ్య విద్యాదికారి రాజేశ్వరి వివరించారు. ఏదైన తిన్న తర్వాత, మరుగుదొడ్డికి వెళ్లి వచ్చిన తర్వాత తప్పకుండా చేతులు సోపుతో కడుక్కోవాలని చెప్పారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమాల్లో ఎంఈఓ హసన ్ బాషా, డాక్టర్ దినేష్‌కుమార్,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సోమలలో నులిపురుగుల మాత్రలు పంపిణీ

సోమల,మార్చి14ప్రభాతవార్త

మండల పరిదిలోని సోమల,కందూరు,నంజంపేట, పెద్దఉప్పరపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు అన్ని పాఠశాలల్లో మంగళవారం జాతీయనులిపురుగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా ఆయా పీహెచ్‌సీల పరిదిలోని వైద్యులు,సిబ్బంది వెళ్లి పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం అనంతరంమొత్తం మండలంలోని 2693 మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## రాజగోపాల్‌రాజు మృతికి పలువురు సంతాపం

**పుత్తూరురూరల్, మార్చి 14 ప్రభాతవార్త:**

పుత్తూరు మండల పరిధిలోని కేబీఆర్ పురం గ్రామానికి చెందిన విశ్రాంత విద్యుత్‌శాఖ ఉద్యోగి పుత్తూరు అయ్యప్పస్వామి ఆలయ గురుస్వామి సోమవారం మధ్యాహ్నం మృతి చెందారు. మంగళవారం స్వగృహంలో దహన క్రియలు చేపట్టారు. ఈ సందర్భంగా పుత్తూరు మున్సిపల్ వైస్ చైర్మన్ జయప్రకాష్, పుత్తూరు అయ్యప్పస్వామి సేవాసమాజం పుత్తూరు బ్రాహ్మణ సంఘ సభ్యులు పుత్తూరు శివాలయం అర్చకులు మురళీధర్ గురుకుల్, పుత్తూరు శివాలయ చైర్మన్ కొడగంటి రమేష్‌బాబు, శ్రీ విద్యా డిగ్రీ కళాశాల చైర్మన్ ఉమామహేశ్వర్, వైసీపీ నాయకులు కె.టి.ప్రసాద్‌రెడ్డి, అన్నా లోకనాథం, వడివేలు, టీడీపీ నాయకులు తదితరులు సంతాపం తెలిపారు.

## అన్ని రంగాల్లో మహిళలదే అగ్రస్థానం - ఎంఎస్ఆర్



**రేణిగుంట, మార్చి 14 ప్రభాతవార్త:**

ప్రస్తుత సమాజంలో అన్ని రంగాల్లో మహిళలు అగ్రస్థానంలో ఉన్నారని తారకరామానగర్ వైసీపీ ఇన్‌చార్జి మన్యం శ్రీనివాసులురెడ్డి(ఎంఎస్ఆర్) అన్నారు. మహిళా దినోత్సవ వేడుకలు రేణిగుంట మండలం కరకంబాడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న మన్యం శ్రీనివాసులురెడ్డి పలువురు మహిళా ఉపాధ్యాయులకు ధృవీకరణ పత్రాలు, మెమెంటోలు అందజేసి వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయులను అపర సరస్వతీ దేవులుగా అభివర్ణించారు. విసుగు విరామం లేకుండా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయడంలో వారికి వారే సాటి అన్నారు. ఎంతో మంది మహిళలు ఎన్నో ఉన్నత పదవుల్లో ఉన్నారన్నారు. భారత రాష్ట్రపతి, భారత ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్మును ఈ సందర్భంగా గుర్తు చేశారు. సన్మాన కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ వెంకటరమణ, అబ్దుల్‌కలాం ట్రస్టు చైర్మన్ బాషా, అబ్దుల్‌కలాం ట్రస్టు రాష్ట్ర యువజన అధ్యక్షుడు హేమంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివ, యువ నేతలు అజయ్‌శర్మ, శరత్, రోహిత్, శివ, హృతిక్, పాఠశాల బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికల సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో విశ్వం విద్యార్థుల హవా

**తిరుపతి (విద్య), మార్చి 14, ప్రభాతవార్త**



మంగళవారం విడుదలైన కిట్టూరు బాలికల సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో నలుగురు విశ్వం చిన్నారులు డి. దేవాన్షి, డి. వినతి చౌదరి, కే. మాన్విక రెడ్డి, ఎస్ వర్షిణిలు ఎంపిక అయ్యారని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వం విద్యా సంస్థల అధినేత డా. ఎన్. విశ్వనాధ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విశ్వ నాథ్ రెడ్డి మాట్లాడుతూ 2023 విద్యా సంవత్సరానికి జాతీయ స్థాయిలో 6, 9వ తరగతిలో ప్రవేశం కొరకు జరిగిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ టెస్ట్ ప్రవేశ పరీక్ష మెరిట్ లిస్ట్ ఫలితాలలోను తిరుపతి విశ్వం విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకుతో పాటు 10 లోపు 7 ర్యాంకులతో పాటు గణితంలో 150/150 ఇంటెలిజెన్స్ టెస్ట్‌లో 50/50 మార్కులు విశ్వం విద్యా సంస్థల విద్యార్థులు సాధించడం మన రాష్ట్ర విద్యా శాఖకే గర్వకారణమని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల కరస్పాండెంట్ తులసి విశ్వనాథ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ ఎన్. విశ్వచందన్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థుల్ని అభినందించారు.

## నులి పురుగులను నివారిద్దాం



**నగరి, మార్చి 14 ప్రభాతవార్త:**

నులి పురుగులు నివారిద్దామని డీఐవో డాక్టర్ రవిరాజు అన్నారు. మంగళవారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా మండలంలోని బుగ్గ అగ్రహారం, సత్రవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నులి పురుగుల మందుల పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బుగ్గ అగ్రహారంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. పిల్లల కడుపులోని నులి పురుగులను నివారించడం ద్వారా పిల్లల ఆరోగ్యాన్ని కాపాడవచ్చని చెప్పారు. ఏడాది నుంచి 19 ఏళ్ళ లోపు పిల్లకు నులి పురుగుల నివారణ మాత్రలను అందించాలన్నారు. ఈ నెల 18వ తేదీ వరకు అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, జూనియర్ కళాశాలలో పంపిణీ చేయాలన్నారు. మాత్రలను వినియోగించడంపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడం జరిగిందని, ఈ కార్యక్రమం క్షేత్రస్థాయిలో విజయవంతం కావడానికి స్థానిక ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ప్రజారోగ్య విభాగం అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. పాఠశాలలకు అవసరమైన మందులను సంబంధిత ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రమేష్‌కుమార్, ఎంపీహెచ్ ఈవోలు, ఎంపీహెచ్ఎస్, హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

## 31 లోపు పన్నులు చెల్లించాలి

**నగరి, మార్చి 14 ప్రభాతవార్త:**

ఈ నెల 31వ తేదీ లోపు మున్సిపల్, నీటి పన్నులు చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి పనులు చేపట్టడానికి, పరిపాలన విభాగం సక్రమంగా నిర్వర్తించడానికి మున్సిపల్ పన్నులు ప్రధానమన్నారు. పన్ను బకాయిలున్న వారికి ఈ నెల 31 వరకు గడువు ఉంటుందని అందరూ ఆ తేదీ లోపు పన్ను చెల్లించాలన్నారు. గడువు లోపు చెల్లించకుంటే మున్సిపల్ నిబంధనల మేరకు చట్టపరమైన చర్యలు చేపట్టవలసి ఉంటుందన్నారు.

## టీబీ పేషెంట్లకు పౌష్టికాహారం కిట్లు

**నగరి, మార్చి 14 ప్రభాతవార్త:**

మండలంలోని బుగ్గ అగ్రహారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. రవిరాజు టీబీ పేషెంట్లకు పోషకాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందుల తో పాటు మంచి ఆహారం అందిస్తే టీబీ పేషెంట్లు కోలుకుంటారన్న ఉద్దేశంతో ప్రధాన మంత్రి టీబీ ముక్త భారత్ అభియాన్ అనే పథకాన్ని ప్రవేశపెట్టి ఆ పథకంలోకి దాతల ప్రమేయాన్ని తీసుకువచ్చారన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రమేష్‌బాబు, ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

## ఎంపేడులో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

**శ్రీకాళహస్తి రూరల్, మార్చి 14 ప్రభాతవార్త**



శ్రీకాళహస్తి మండలం ఎంపేడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మంగళవారంజాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవాన్ని నిర్వహించారు. ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ సుధీర్‌కుమార్ పర్యవేక్షణలో విద్యార్థులకు అవగాహన కల్గించారు. ఆయన గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాల్లో విద్యార్థులకు అవగాహన కల్గిస్తూ పిల్లలకు నులిపురుగుల నివారణకు, రక్త హీనతతో బాధపడే వారికి, కిశోర్‌బాలికలకు కడుపులో నులి పురుగులు ఉన్నట్లైతే వారు శారీరకంగాను, మానసిక లోపంతో ఎదుగదల లేకుండా ఉంటారని లక్షణాలను వివరించారు. వీటి నివారణకు 18సంవత్సరాల లోపు పిల్లలకు అల్‌ఫెన్‌డజోల్ 400 మిల్లి గుళిక ద్వారా నివారించవచ్చునని వివరించారు. మండలంలోని పలు గ్రామాల్లో వీటిని అందించారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, లక్ష్మయ్య, గోపి, సరిత, జయకుమారి, గోపాలకృష్ణ, సిహెచ్‌ఓముంతాజ్‌బేగం, పిహెచ్ ఎంం అమ్మణమ్మ, ఎంపిహెచ్ఓ వెంకటసుబ్బయ్య, అంగన్‌వాడి సిబ్బంది వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది

## శ్రీసిటీ ఇసుజు పరిశ్రమచే...

### సత్యవేడు పాలిటెక్నిక్ కళాశాలకు డిజీల్‌ఇంజిన్ వితరణ



***సత్యవేడు, మార్చి 14, ప్రభాతవార్త:*** తమ కార్పోరేట్ సామాజిక చర్యల్లో భాగంగా శ్రీసిటీలోని ఇసుజు పరిశ్రమ సత్యవేడు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మెకానికల్ విభాగానికి రూ॥4 లక్షల విలువ చేసే అధునాతన 4-స్ట్రోక్ బిఎస్-6 డీజిల్ ఇంజిన్‌ను వితరణగా ఇచ్చింది. మంగళవారం కళాశాల ఆవరణలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఇసుజు ఇంజనీరింగ్ బిజినెస్ సెంటర్ ఇండియా లిమిటెడ్ ప్రెసిడెంట్ రాజేష్ మిట్టల్ పాల్గొని, ఇసుజు-ఐఎంఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ కెనెడి, రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ నిర్మల్ కుమార్, శ్రీసిటీ ఫౌండేషన్ మేనేజర్ సురేంద్రకుమార్ సమక్షంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉషాదేవికి లాంఛనంగా ఇంజిన్‌ను అందజేశారు. ఈతరహావితరణలతో పాటు విద్యార్థులకు పారిశ్రామికశిక్షణ, ఉద్యోగ కల్పనకు అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇసుజు ఫ్యాక్టరీ మేనేజర్ గోపాలకృష్ణన్ ఇంజన్ ఉపయోగాలు, దానిని ఎలా ఉపయోగించాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అధ్యాపకులు, విద్యార్థులకు వివరించారు. పాలిటెక్నిక్ మెకానికల్ విద్యార్థులు ఇంజన్ టెక్నాలజీ గురించి భాగా అర్థం చేసుకోవడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని ఆర్‌జెడి నిర్మల్ కుమార్ అన్నారు. ఇంజిన్ వితరణతో పాటు విద్యార్థులకు పరిశ్రమ శిక్షణ, ఉద్యోగాల కల్పనకు సహకరిస్తున్న యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇసుజు సిఎస్ఆర్ చర్యలను శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన ప్రకటనలో అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు పరిశ్రమ, కళాశాలల అనుసంధానికి శ్రీసిటీ పరిశ్రమలు చూపుతున్న చొరవ పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ చర్యలు ఫలితంగా ఖచ్చితంగా పాలిటెక్నిక్ విద్యార్థులు తమ సాంకేతిక విద్యానైపుణ్యాన్ని పెంపొందించుకుని శ్రీసిటీలోని విస్తృత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటారని ఆయన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

## మాస్టర్ ప్లాన్ రోడ్లను వేగవంతం చేయాలి

### కమిషనర్ అనుపమ అంజలి



**తిరుపతి కార్పొరేషన్, మార్చి 14, ప్రభాతవార్త**

తిరుపతి నగరంలో రూపుదిద్దుకుంటున్న మాస్టర్ ప్లాన్ రోడ్ల పనులను వేగవంతం చేయాలని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. తిరుపతిలో మాస్టర్ ప్లాన్ రోడ్ల పనులు జరుగుతున్న కొర్లగుంట మెయిన్ రోడ్, చింతలచేను, హీరోహోండా షోరూమ్, అంకురా హాస్పిట్ ప్రదేశాలను మంగళవారం కమిషనర్ అనుపమ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ తిరుపతి నగరంలో రోజు రోజుకి పెరుగుతున్న జనాభాకి సౌకర్యవంతంగా వుండేలా, అధిక సమయం ట్రాఫిక్ జామ్‌తో ఇబ్బందులు పడే వాహనదారులకు అనువుగా వుండేలా మాస్టర్ ప్లాన్ రోడ్లను నిర్మించడం జరుగుతున్నదన్నారు. మాస్టర్‌ప్లాన్ రోడ్లలో బిటి రోడ్లును శరవేగంగా చేయించాలని, కోర్ట్ కేసులు వున్నవాటిపై ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిష్కారానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పనులు వేగవంతం చేసేందుకు ఇంజనీరింగ్ అధికారులు, ప్లానింగ్ అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్లు పూర్తి అయితే నగరంలో ట్రాఫిక్ కష్టాలు చాలా వరకు తీరుతాయని కమిషనర్ అనుపమ అంజలి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సునిత, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిప్యూటీ సిటీ ప్లానర్ దేవి కుమార్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు బాలసుబ్రమణ్యం, షణ్ముగం, డిఈలు సంజీవ్ కుమార్, మహేష్ పాల్గొన్నారు.

## కోళ్ళ లారీ ఢీకొని ఒకరు మృతి -మరొకరికి తీవ్రగాయాలు

**చంద్రగిరి, మార్చి 14 ప్రభాతవార్త:**



కోళ్ళ లారీ ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఎస్ఐ వంశీధర్ వివరాల మేరకు .. పాకాల మండల పరిధిలోని మనిపిరెడ్డి పల్లికి చెందిన రామ్మూర్తి తన సమీప బంధువు హరిబాబుతో కలసి ద్విచక్ర వాహనంపై తిరుపతికి బయలుదేరారు. మండల పరిధిలోని ఐతేపల్లి వద్ద పెట్రోల్ పట్టించుకుని తిరిగి సర్వీస్ రోడ్డు నుండి మెయిన్ రోడ్డుకు దాటుకునే క్రమంలో తిరుపతి నుండి చిత్తూరు వైపు వెళుతున్న కోళ్ళ లారీ వేగంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెనుక కూర్చున్న రామ్మూర్తి లారీ క్రిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. హరిబాబు తీవ్రగాయాలపాలయ్యాడు. సమాచారం అందుకున్న ఎస్ఐ వంశీధర్ తన సిబ్బందితో సంఘటనా స్థలికి చేరుకుని క్షతగాత్రుడిని 108 ద్వారా తిరుపతి రుయాకు తరలించారు. ప్రమాదంలో రామ్మూర్తి మృతి చెందడంతో కోళ్ళ లారీ డ్రైవర్ పరారయ్యాడు. మృదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు. నిందితుడి కోసం గాలింపు చేపట్టారు.

## రక్తహీనత నివారణకు ఆల్బెండ్‌జోల్ పంపిణీ

### డాక్టర్ హేమలత

**రామచంద్రాపురం, మార్చి 14 ప్రభాతవార్త:**



విద్యార్థులలో రక్తహీనత నివారణకు ఆల్బెండ్‌జోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు కమ్మపల్లి పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ హేమలత తెలిపారు. మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వెరిటాస్ సైనిక స్కూల్లో విద్యార్థులకు ఆల్బెండ్‌జోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాల పారిశుధ్యంతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించి అంటువ్యాధులను దూరం చేయాలన్నారు. వేసవిలో వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో వెరిటాస్ సైనిక్ స్కూల్ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు

**పుత్తూరురూరల్, మార్చి 14 ప్రభాతవార్త:**



జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఎంఈవో తిరుమలరాజు, సీడీపీవో పద్మజ, వైద్యాధికారులు చైతన్య, కల్యాణి, హేమభూషణంరెడ్డిల ఆధ్వర్యంలో మంగళవారం అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని విద్యార్థులకు నులి పురుగుల మాత్రలు మింగించారు. ఈ సందర్భంగా గొల్లపల్లి వైద్యాధికారిణి డా. చైతన్య మాట్లాడుతూ పిల్లలు ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవడంతో పూర్తిగా నులి పురుగుల వ్యాధిని నయం చేయవచ్చన్నారు. పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత కలిగి ఉండాలని, అప్పుడే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. నులి పురుగుల కారణంగా పిల్లల్లో రక్తహీనత ఏర్పడుతుందని, దీంతో అనారోగ్యానికి గురవుతారని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ పర్యవేక్షకులు గీతాంజలి, భారతి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఆనంద్ గౌడ్‌ను పరామర్శించిన రుద్రకోటి సదాశివం

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మార్చి 14 ప్రభాతవార్త:**

సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా అక్రమాలకు పాల్పడుతున్న వైసిపి నాయకులను అడ్డుకోవడంతో వారు చేసిన దాడిలో తీవ్రంగా గాయపడి రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద్ గౌడ్‌ను టిడిపి తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షుడు అధ్యక్షుడు రుద్రకోటి సదాశివం మంగళవారం పరామర్శించారు. ఆయనపై జరిగిన దాడిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. అనంతరం రుద్రకోటి సదాశివం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఈ విధంగా ప్రతి పక్ష నాయకులపై దాడులకు పాల్పడటం మంచి పద్ధతి కాదని పద్ధతి కాదని ఖండించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆముదాల తులసీరామ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి గ్రామాల్లో జాతర సంబరాలు

**శ్రీకాళహస్తి, మార్చి 14 ప్రభాతవార్త**

ధార్మిక కేంద్రంగా విరాలజిల్లుతున్న శ్రీకాళహస్తి పట్టణంలోని పలు ప్రాంతాల్లోనూ, పరిసర గ్రామాల్లో జాతర సంబరాలు చోటు చేసుకున్నాయి. వేసవి కాలం వస్తుందంటే పంటలతో గాదులు నిండి సుభిక్షంగా ఉన్నపుడు జాతరులు, పొంగళ్ళునిర్వహించటం ఆనవాయితి. అలాగే శ్రీరామనవమి ఉత్సవాలు భారీ ఎత్తుననిర్వహించటం ఆనవాయితి. ఈనేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని బహాదూరుపేటలోని నల్లగంగమ్మ ఆలయంలో మంగళవారం జాతర సంబరాలు ప్రారంభమయ్యాయి. తెట్టు నుంచి బహదూరుపేటలోని తెట్టురాయి వరకు విద్యుత్ దీపాల కాంతులతో శోభాయమానంగా ముస్తాబు చేసారు. విద్యుత్ తోరణాలతో కన్నులుమిరుమిట్లు గొల్పుతున్నాయి.

***కొత్త కండ్రిగలో జాతర సంబరాలు:***

శ్రీకాళహస్తి పట్టణానికి ఒక కిలో మీటర్ దూరంలోని బైపాస్‌రోడ్డు పక్కనే వెలసిన కొత్త కండ్రిగ గ్రామంలో మంగళవారం జాతర సంబరాలు చోటు చేసుకున్నాయి. జాతర సందర్భంగా బైపాస్‌రోడు నుంచి విద్యుత్ దీపాల కాంతులతో ముస్తాబు చేసారు. యువకులు చుట్టుపక్కల గ్రామాలు దద్దరిల్లే లా బ్యాండు, తప్పెట్లను ఏర్పాటు చేసుకున్నారు. అయితే గ్రామంలో యువకులు 9సంవత్సరాల తరువాత జరుగుతున్న జాతర సందర్భంగా ఉత్సాహంగా ఫ్లెక్సిలు, బ్యానర్లు ఏర్పాటు చేసుకోవాలంటే నిర్వాహకులు అభ్యంతరం చెప్పటంతో అసంతృప్తికి గురయ్యారు. గ్రామంలోని యువకుల్లో ఎనలేని ఉత్సాహంతో ఏర్పాట్లలో తలమునకలయ్యారు.

***తగ్గని రద్దీ:***

**శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం కూడా రద్దీ తగ్గలేదు. మధ్యాహ్నం నుంచి ఆలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు రాహుకాలంలో జరిపించుకొనుటకు భక్తులు బారులు కట్టారు. ఈనేపథ్యంలో సుమారు 20వేల మంది స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు సమాచారం. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు రికార్డు స్థాయిలోనే జరిగాయి. నాలుగువేల పూజలు జరిగినట్లు ఆలయాధికారులు ప్రకటించారు. ఇందులో రూ.500ల పూజలు 2219జ రిగినట్లు తెలిపారు. అభిషేకాలు 42, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 23 గోపూజలు 69 అర్చనలు 150జరిగినట్లు వివరించారు. ప్రసాదాలు 17వేల అమ్ముడుపోయినట్లు ఆలయాధికారులు వివరించారు.

## సృష్టికి మూలాధారం స్త్రీ మూర్తి - పవిత్రరెడ్డి

**రేణిగుంట, మార్చి 14 ప్రభాతవార్త:**



అంతర్జాతీయ మహిళా దినోత్సవ రేణిగుంట పట్టణ రైల్వే ఇన్‌స్టిట్యూట్ లో సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ మంగళవారం ఘనంగా నిర్వహించింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న రేణిగుంట మండల వైసీపీ ఇన్‌చార్జి పవిత్రరెడ్డి మాట్లాడుతూ మహిళగా జన్మించినందుకు తాను ఎంతో గర్వపడుతున్నానన్నారు. సృష్టికి మూలాధారం స్త్రీ మూర్తి అన్నారు. స్త్రీ లేని సమాజాన్ని ఊహించుకోలేమన్నారు. సృష్టి స్థితి లయ కారకులైన బ్రహ్మ విష్ణు మహేశ్వరులు మహాశక్తి అనే స్త్రీ మూర్తికి జన్మించారన్నారు. స్త్రీకి పురాణాల్లోనే ప్రథమ స్థానం ఉందన్నారు. అలాంటి మహిళలను గౌరవించడం అందరి బాధ్యతగా తెలిపారు. రైల్వేశాఖలో తొలి మహిళా పైలట్(రైలు ఇంజన్ డ్రైవర్)గా పని చేసిన సురేష్ యాదవ్‌ను ఈ సందర్భంగా గుర్తు చేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా తూతూ మంత్రంగా మహిళలను పొగడడం కాదని మహిళలు ఎప్పటికీ పూజీనయులు అన్నారు. అనంతరం వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరచిన రైల్వే ఉద్యోగులకు మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో రేణిగుంట ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, గుంతకల్ రైల్వే డివిజన్ సంఘ్ అధ్యక్షుడు బాబు, మాధవి, వైస్ ఎంపీపీ సుజాత, సర్పంచ్ నాగేషం, వైసీపీ సీనియర్ నేతలు జువ్వల దయాకర్‌రెడ్డి, యోగేశ్వర్‌రెడ్డి, తిరుపతి జిల్లా వైసీపీ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు మహ్మద్, రసూల్, వైసీపీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, కో-ఆప్షన్ మెంబరు సుభాన్‌రాజా, పలువురు మజ్దూర్ సంఘ్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## నేడు బహదూరుపేట నల్లగంగమ్మ జాతర

**శ్రీకాళహస్తి, మార్చి 14 ప్రభాతవార్త**



పట్టణంలోని బహదూరుపేటలో వెలసిన నల్లగంగమ్మ అమ్మవారి జాతరను నేడు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ కంటారమేష్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఆలయంలో వెలసిన అమ్మవారికి విశేషపూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించనున్నారు. ఇప్పటికే కంటావీధి, బహదూరుపేద, సాలిపేట వరకు విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. అమ్మవారి ఉత్సవమూర్తి నిలచేచోట చలువపందిళ్ళు వేసి సిద్ధంచేశారు. రాత్రి అమ్మవారి ఉత్సవమూర్తిని ఊరేగింపు అనంతరం అమ్మవారిని నిలపుదలచేస్తారు. సాధారణంగా మార్చి నెల నుంచి పుణ్యక్షేత్రంలో జాతర మహోత్సవాలు ప్రారంభం అవుతాయి. నేడు బహదూరుపేటలో వెలసిన నల్లగంగమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**పుత్తూరురూరల్, మార్చి 14 ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందిన సంఘటన పుత్తూరు మండల పరిధిలో మంగళవారం సాయంత్రం జరిగింది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా.... నగరి పట్టణ పరిధిలోని చింతలపట్టెడకు చెందిన ప్రభాకర్(27) నగరి ఏరియా ఆస్పత్రిలో కాంపౌండర్‌గా పని చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం విధులు ముగించుకుని పుత్తూరు మండలం ఉత్తరపు కండ్రిగ దళితవాడలో భార్య ఏడాది బాబును చూసేందుకు ద్విచక్రవాహనంపై బయలుదేరాడు. తిరుపతి-చెన్నై జాతీయ రహదారి పరమేశ్వరమంగళం వద్ద పుత్తూరు నుంచి నగరి వైపు వెళుతున్న వ్యాన్ ఢీకొంది. ఈ సంఘటనలో ప్రభాకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ లక్ష్మీనారాయణ తెలిపారు.

## ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థుల వితరణ

**శ్రీకాళహస్తి, మార్చి 14 ప్రభాతవార్త**



శ్రీకాళహస్తి పట్టణంలోని బహదూరుపేటకు చెందిన పూర్వ విద్యార్థులు భాస్కరపేట మున్సిపల్ ఉన్నత పాఠశాలకు మంగళవారం ఫర్నిచర్‌ను బహూకరించారు. సుమారు రూ.50వేల విలువ కల్గిన ఫర్నీచర్‌ను అందించారు. ఈ పాఠశాలలో 1984-85వ సంవత్సరం చదివిన ఢిల్లిబాబు ఇటీవల పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ పాఠశాలలో పని చేస్తున్న గురుదేవులకు సత్కరించారు. పాఠశాలకు ఏదైనా అవసరమా? అని ప్రశ్నించారు. వారు పాఠశాలకు అవసరమైన ఫర్నీచర్‌కు సంబంధించి విన్నవించారు. ఢిల్లిబాబు వెంటనే ఈ పాఠశాలలో పూర్వ చదివిన అందరితో సమావేశం నిర్వహించారు. పాఠశాల గురువుల అభ్యర్థనను సమావేశంలో చర్చించారు. వెంటనే సుమారు50వేల రూపాయల విలువ కల్గిన ఫర్నీచర్‌ను అందించుటకు నిర్ణయించి మంగళవారం అందించారు. 17 ఎస్ టైప్ కుర్చిలు, మూడు గాద్రేజ్ టేబుల్స్‌ను ప్రధానోపాధ్యాయులు రుక్మానంద రెడ్డికి అందజేసారు. ఈ కార్యక్రమాల్లో ఢిల్లిబాబుతో పాటు పిఎం చంద్ర, ఈ. ప్రకాష్, కే.చంద్రశేఖర్, టిటిడి మధు, లెక్చరర్ యుగంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం దొంగనాటకాలు జనాలకు తెలుసు

**శ్రీకాళహస్తి, మార్చి 14 ప్రభాతవార్త**



ఎంఎల్‌సి ఎన్నికల్లో తెలుగుదేశం ప్రజల చేత భంగపడటం తప్పదని తెలుసుకొని వైకాపాపై దొంగ ఓట్ల నాటకాలు ఆడారని మంగళవారం వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శివమెత్తారు. ఈ సందర్భంగా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ దొంగ ఓట్లకు సంబంధించి దేశం నాయకుడు బొజ్జల సుధీర్‌రెడ్డి చేసిన ఆరోపణలను ఖండించారు. దొంగోట్లు పోలయ్యాయంటే పోలింగ్ 95 శాతం జరగాలి. అయితే ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలీసులు నిఖచ్చితంగా పరిశీలన జరిపిన తరువాతనే అనుమతించారు. బూత్‌లలో ఒక్క ఎంఎల్ఏ మాత్రమే వెళ్ళారు. సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఆయన పర్యవేక్షణలో ఎంతో పారదర్శకత తో ఎన్నికలు జరిగాయి. ఎన్నికలంటే ఆయనకు నమ్మకం ఉంది, తెలుగుదేశం నాయకత్వం మీద నమ్మకం లేదా? కార్యకర్తల మీద నమ్మకం లేదా? తెలుగుదేశం డ్రామాలు జనం చూస్తున్నారని అంజూరు శ్రీనివాసులు అన్నారు. అన్నింటిని రాజకీయం చేయటానికి ప్రయత్నించటం శోచనీయం అన్నారు. ప్రజల్లో మనిషి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, దొంగమాటలు వద్దు ప్రజల ఆశీర్వాదాలున్న నాయకుడు మా ఎంఎల్ఏ అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఉన్నం వాసుదేవనాయుడు మిద్దెల హరి, సుమతి, సిరాజ్‌బాషా, వడ్లతాంగాళ్ బాలాజిప్రసాద్‌రెడ్డి యతిరాజులు, జివికె రెడ్డి, యుగంధర్‌రెడ్డి, పులిరామచంద్ర, ఆర్కాటు ముత్తు, శ్రీవారి సురేష్, క ంఠా ఉదయ్‌కుమార్, మనోహర్‌రెడ్డి, కంచి గురవయ్య, ఇర్ల మాధవయ్య, జీలాని, దాము, పార్థసారధి గౌడ్, గిరిగౌడ్, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

**శ్రీకాళహస్తి, మార్చి 14 ప్రభాతవార్త**



పట్టణంలోని భాస్కరపేట యుపిహెచ్‌సి కేంద్రం ఆధ్వర్యంలో వైద్యాధికారి డాక్టర్ ఈ.మాధవ్ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని భాస్కరపేట యుపిహెచ్‌సి పరిధిలోని మున్సిపల్ స్కూల్, కళాశాలలు, గురుకుల పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రైవేటు కేంద్రాలు, డ్రాప్‌అవుట్స్‌కు అల్బెండజోల్ మాత్రలను పంపిణీచేయడం జరిగింది. ఈసందర్భంగా వైద్యాదికారి ఏడాది వయస్సు నుంచి 2సంవత్సరాల పిల్లలకు సగం మాత్రం, 2 సంవత్సరాల నుంచి 3సంవత్సరాల చిన్నారులకు 1 మాత్ర, 3సం. నుంచి 19సంవత్సరాల బాల, బాలికలకు ఒక మాత్ర నమిలిమింగాలని తెలిపారు. కార్యక్రమం ఏడాదిలో రెండుసార్లు జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు చేతుల పరిశుభ్రత ఎలా చేసుకోవాలో వివరించారు. కమ్యూనిటీఆర్గనైజర్ ఎ.సుజాత, సచివాలయ ఆరోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా ఉండాలంటే నులిపురుగుల నిర్మూలనే మార్గం

**శ్రీకాళహస్తి, మార్చి 14 ప్రభాతవార్త**



చిన్నారులు ఆరోగ్యంగా ఉండాలంటే వారిలో ఉంటే నులి పురుగులను నిర్మూలిస్తే సరిపోతుందని ఐసిడిఎస్ సిడిపిఓ శాంతిదుర్గ అన్నారు. మంగళవారం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని కాపుగున్నేరి అంగన్‌వాడీ కేంద్రంలో జాతీయ నులిపురుగుల నిర్మూల కార్యక్రమాన్ని సిడిపిఓ శాంతిదుర్గ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 1 నుంచి 6సంవత్సరాల వయస్సు ఉన్న వారికి అంగన్‌వాడీ కేంద్రంలో నులిపురుగుల నిర్మూలనకు ఉపయోగించే ఆల్బెండజోల్ 400ఎంజి మాత్రలను మింగించారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలు మరియు ఆరోగ్య మిత్రలు ఆశావర్కర్లు సహాయంతో గ్రామంలోని 1 నుంచి 19 సంవత్సరాల బాల బాలికలకు నులిపురుగుల నిర్మూలనకు ఉపయోగించే మాత్రలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి శారదాదేవి, కాపుగున్నేరి సబ్‌సెంటర్ ఆరోగ్య మిత్ర జి.ఇరగమ్మ, ఆశా కార్యకర్త, శశిరేఖ మరియు సమలత, అంగన్‌వాడీ కార్యకర్త సి.గౌరి, సహాయకురాలు శకుంతల తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి..సిడిపిఓ

**శ్రీకాళహస్తిరూరల్, మార్చి 14 ప్రభాతవార్త**



హిందూస్థాన్ కోకోలా బేవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సిడిపిఓ శాంతిదుర్గ హజరయ్యారు. ఈసందర్భంగా మహిళలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళల పరిస్థితి మరియు మహిళల నిర్ణయాధికారంకు సంబందించి వివరించారు. ముఖ్యంగా మహిళలు ఆరోగ్యం, మానసిక ఒత్తిడి లేకుండా ఉండడం, మానవ సంబందాలు కుటుంబంలో సంబందాలు సక్రమంగా ఉండేవిధంగ చూసుకోవడం పిల్లల పెంపకంపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ సిఎస్ఆర్ మేనేజర్ మరియు వారి సిబ్బంది గ్రామంలోని మహిళలు హజరయ్యారు.

## నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ

**వడమాలపేట, 14 ప్రభాతవార్త:**



మండలంలో నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ 95 శాతం పూర్తి చేసినట్లు మండల వైద్యాధికారి డా. చక్రపాణి తెలిపారు. మంగళవారం మండలంలో డివార్మింగ్ మాత్రలను వైద్య సిబ్బంది అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, జూనియర్ కళాశాలకు వెళ్లి విద్యార్థుల చేత మింగించారు. మండలంలో 5553 మంది పిల్లలకు మింగించాలన్నది లక్ష్యంగా కాగా 5279 మందికి ఇచ్చారు. జిల్లా అదనపు వైద్య, ఆరోగ్య అధికారి డా. సుధారాణి వడమాలపేటకు వచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. బుధవారం మిగిలిపోయిన వారిని గుర్తించి వంద శాతం పూర్తి చేయాల్సిందిగా సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ చంద్రమోహన్, కుమార్‌రాజు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఇండోర్ స్టేడియంను వచ్చే నెలలో ప్రారంభించాలి

**కమిషనర్ అనుపమ అంజలి**

తిరుపతి కార్పొరేషన్, మార్చి 14, ప్రభాతవార్త



తిరుపతి ఇందిరా మైదానం పక్కన నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియం పనులను వేగవంతం చేసి వచ్చే నెలలోపు ప్రారంభించేలా పనులు నిర్వహించాలని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, తిరుపతి స్మార్ట్ సిటీ ఎండి అనుపమ అంజలి ఆదేశాలు జారీ చేసారు. ఇండోర్ స్టేడియం పనులను మంగళవారం కమిషనర్ అనుపమ పరిశీలిస్తూ పనులు ఆలస్యం కాకుండా అధికారులు శ్రద్ధ తీసుకుని పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పనులు ఆలస్యం చేస్తే తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని కమిషనర్ హెచ్చరికలు జారీ చేసారు. ఏడు కోట్లతో స్మార్ట్ సిటీ నిధులతో నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియం అందుబాటులోకి వస్తే తిరుపతి క్రీడాకారులకు సౌకర్యవంతంగా వుంటుందని కమిషనర్ అనుపమ అంజలి తెలిపారు. కమిషనర్ వెంట మున్సిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఏయికామ్ సంస్థ బాలాజీ పాల్గొన్నారు.

## ఏడు వారాల నగలు లాకర్లో డిపాజిట్



శ్రీకాళహస్తి,మార్చి 14 ప్రభాతవార్త

శ్రీజ్ఞాన ప్రసూనాంబసమేత శ్రీకాళహస్తీశ్వరునికి సంబంధించిన ఏడు వారాల నగలను మంగళవారం ఆలయాధికారులు బ్యాంకులో డిపాజిట్ చేసారు. స్వామి అమ్మవార్లకు ఏడు వారాల నగలు సుమారు 144 రకాలు నాడు పరిపాలించిన రాజులు తయారు చేయించారు. విలువ కట్టలేని ఈ నగలను భద్రత దృష్ట్యా బ్యాంకు లాకర్లో భద్రపరచటం ఆనవాయితిగా వస్తుంది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా లాకర్లోనుంచి వాటిని తీస్తారు. లెక్క మించి నగలున్నా వాటిలో వినియోగానికి ఉపయోగపడేవి కేవలం 15 నుంచి 20 రకాలు మాత్రమే. మహాశివరాత్రి కి ముందు స్వామి అమ్మవార్ల అలంకారాలకు బ్యాంకు లాకర్ల నుంచి బయటకు తీసిన ఏడు వారాల నగలను మళ్ళీ యథతథంగా బ్యాంకు లాకర్లో భద్రపరచారు. ఈ కార్యక్రమాల్లో ఇఓ వికె సాగర్‌బాబు ఆలయ అలంకార గురుకుల్ రాజేష్ గురుకుల్, యుగంధర్,అప్రైజర్ రవికుమార్, సూపరింటెండెంట్ శ్రీహరి,బాలాజి. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐన్‌స్టీన్ జయంతి



స్పై ఆకారంతో విద్యార్థుల ప్రదర్శన.

బంగారుపాళ్యం, మార్చి 14 ప్రభాతవార్త:

ప్రముఖ శాస్త్రవేత్త ఆల్‌బర్ట్ ఐన్‌స్టీన్ జయంతిని మంగళవారం టేకుమంద జడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఇన్‌ఛార్జీ హెడ్మాస్టర్ వేణురెడ్డి ఐన్‌స్టీన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు షంషీర్‌ఖాన్ మాట్లాడుతూ ఉష్ణ బిళాలపై ఐన్‌స్టీన్ పలు పరిశోధనలు చేశారన్నారు. విజ్ఞాన శాస్త్రంకు ఐన్‌స్టీన్ పలు సేవలు అందించారని గుర్తు చేశారు. ఐన్‌స్టీన్ జన్మదినం సూచికగా స్పై సిద్ధాంతం ఆకారంలో విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవిచంద్రారెడ్డి, వెంకటస్వామి, జయప్రకాష్, జయకుమార్, సుబ్బలక్ష్మి, జయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## జనావాసంలో వచ్చిన జింక

వి.కోట, మార్చి 14 ప్రభాతవార్త



స్థానిక బాలుర హైస్కూల్ మైదానంలోకి ఓ జింక వచ్చి స్థానికుల కంటపడింది. కాగా జింక ఆహారం కోసం వచ్చినట్లు తెలుస్తోంది. జింకను గమనించిన శునకాలు వెంబడించాయి. దీంతో జింక తప్పించుకునే యత్నంలో హైస్కూల్ మైదానంలోని నీటి తొట్టెలో పడింది. ఇది గమ నించిన స్థానికులు అటవీ అధికారులకు సమా చారం అందించడంతో వారు అక్కడకు చేరుకుని జింకకు ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం జింకను సమీప అటవీ ప్రాంతంలో వదిలినట్లు డిఆర్వో వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు.

## ముత్యాలమ్మ అమ్మవారి హుండీ లెక్కింపు



చిల్లకూరు మార్చి 14 ప్రభాతవార్త

తూర్పుకనూరు గ్రామంలో వెలసియున్న ముత్యాలమ్మ అమ్మవారి జాతరలో భాగంగా మంగళవారం 67 రోజులకు ముత్యాలమ్మ,పోలేరమ్మ ఆలయాల వద్ద ఏర్పాటు అయి ఉన్న హుండిలను లెక్కించగా 7 లక్షలా,64 వేల,983 రూపాయాలు వచ్చినట్లు ఆలయ ఇనస్పెక్టర్ శ్రీలత తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ ఇఓ కె నవీన్‌కుమార్,మాజీ చైర్మన్ వేమారెడ్డి మురళీమోహన్‌రెడ్డి,మాజీ కమీటి సభ్యులు దువ్వూరు చంద్రారెడ్డి,దువ్వూరు సాయికృష్ణారెడ్డి,ఆలయ సిబ్బంది,ఉన్నారు.

## ప్రసాదాల తరలింపుకు వాహనం

శ్రీకాళహస్తి,మార్చి 14 ప్రభాతవార్త



**లడ్డు పోటు నుంచి ప్రసాదాల తరలింపుకు బ్యాటరీ వాహనాన్ని ప్రారంభిస్తున్న చైర్మెన్**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో అవసరమైన వస్తువుల్ని సమకూర్చటంలో ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు చొరవ చూపుతున్నారు. యువకుడైన అంజూరు తారక శ్రీనివాసులు సూచనలను ఆయన అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారు.ఈ నేపధ్యంలో పలు సంస్కరణలను అమలు చేస్తున్నారు. సదుపాయాలు కల్పిస్తున్నారు.ఈ నేపధ్యంలో లడ్డు పోటు నుంచి ప్రసాదాలను కౌంటర్లకు తరలించటం కష్టంగా ఉందనే ఉద్యోగుల అభ్యర్థనతో రూ.5లక్షలతో బ్యాటరీ వాహనాన్ని ఏర్పాటు చేసారు. దాంతో కార్మికులు భుజాల మీద గంపలు మోసే పని తప్పింది. దాంతో లడ్డుపోటు నుంచి సత్వరంగా సకాలంలో ప్రసాదాలను కౌంటర్ల వద్దకు తరలించవచ్చునని భావిస్తున్నారు.బ్యాటరీ వాహనాన్ని మంగళవారం ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రారంభించారు.ఈ కార్యక్రమాల్లో లడ్డు పోటు ఇన్‌చార్జి మునిరెడ్డి, సూపరింటెండెంట్ హిమబిందు,టెంపుల్ ఇన్సెపెక్టర్ సుదర్శనం,సుదర్శనం రెడ్డి, దేవస్థానం అర్చకులు కమల్ గురుకుల్, సిబ్బంది అనిల్‌కుమార్, కామేశ్వరరావులు పాల్గొన్నారు.

# పోలైన ఓట్లకు స్క్రూటినీ



**- పట్టభద్రుల స్థానంలో 70.66 శాతం, ఉపాధ్యాయుల స్థానంలో 89.34 శాతం ఓట్లు పోల్**

**- ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ హరినారాయణన్**



చిత్తూరు, మార్చి 14 ప్రభాతవార్త:

ఉమ్మడి ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు సోమవారం పోలైన ఓట్ల తుది వివరాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ హరినారాయణన్ ప్రకటించారు. చిత్తూరు ఎస్వీసెట్ కళాశాలలో గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరగనుండటంతో మంగళవారం ఈ జిల్లాల్లో జరిగిన పోలింగ్‌కు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు పటిష్ట బందోబస్తు నడుమ ఓట్ల లెక్కింపు కేంద్రంకు చేరాయి. ఎస్వీసెట్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ హరినారాయణన్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు కోన శశిధర్, పట్టభద్రుల ఎన్నికల పరిశీలకులు భాస్కర్ కాటమనేనిల సమక్షంలో స్క్రూటినీ నిర్వహించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 24,741 ఓట్లు పోల్ కావడంతో 89.34 శాతం పోలింగ్ నమోదు అయ్యిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరినారాయణన్ పేర్కొన్నారు. ఇందులో 15,107 మంది పురుషులు, 9,634 మంది స్త్రీలు పోలింగ్ ప్రక్రియలో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకొన్నారన్నారు.

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీలో జిల్లాల వారీగా పోల్ అయిన ఓట్ల వివరాలు:**

అన్నమయ్య జిల్లా: మొత్తం ఓట్లు: 1,932, పోల్ అయిన ఓట్లు: 1,728(89.44)
బాపట్ల జిల్లా: మొత్తం 1,789 ఓట్లు, పోలైన ఓట్లు: 1,686(94.24)
చిత్తూరు జిల్లా: మొత్తం 3,887 ఓట్లు, పోలైన ఓట్లు: 3,448(88.71)
నెల్లూరు జిల్లా: మొత్తం 8,165 ఓట్లు, పోలైన ఓట్లు: 7,277(89.12)
ప్రకాశం జిల్లా: మొత్తం 5,789 ఓట్లు, పోలైన ఓట్లు: 5,322(91.93)
తిరుపతి జిల్లా: మొత్తం 6,132 ఓట్లు, పోలైన ఓట్లు: 5,280(86.11)

**పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో నమోదైన ఓట్ల వివరాలు:**

ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం పరిధిలో మొత్తం 3,79,810 ఓట్లు వుండగా అందులో సోమవారం జరిగిన పోలింగ్‌లో 2,68,387 ఓట్లు పోలైయ్యాయి. ఇందులో 1,76,871 మంది పురుషులు, 91,514 మంది స్త్రీలు, ఇద్దరు ఇతరులు ఓటు హక్కును వినియోగించుకొన్నారు. ఈ నియోజకవర్గ పరిధిలో పోలింగ్ శాతం 70.66 శాతంగా నమోదు అయ్యింది.

అన్నమయ్య జిల్లా: మొత్తం ఓట్లు: 23,838, పోలైన ఓట్లు: 16,850(70.69)
బాపట్ల జిల్లా: మొత్తం ఓట్లు: 26,390, పోలైన ఓట్లు: 19,655(74.48)
చిత్తూరు జిల్లా: మొత్తం ఓట్లు: 54,152, పోలైన ఓట్లు: 43,161(79.70)
ప్రకాశం జిల్లా: మొత్తం ఓట్లు: 82,225, పోలైన ఓట్లు: 59,835(72.77)
నెల్లూరు జిల్లా: మొత్తం ఓట్లు: 1,07,635, పోలైన ఓట్లు: 68,559(63.70)
తిరుపతి జిల్లా: మొత్తం ఓట్లు: 85,570, పోలైన ఓట్లు: 60,327(70.50)

## మొదలైన శ్రీసుగుటూరు గంగమ్మజాతర

-పట్టువస్త్రాలు,కానుకలు సమర్పించిన మంత్రి పెద్దిరెడ్డి





పుంగనూరు, మార్చి 14 ప్రభాతవార్త:

జాతరలలో జిల్లాలోనే ప్రసిద్దిచెందిన శ్రీసుగుటూరు గంగమ్మ జాతర సందర్భంగా మంగళవారం సాయంత్రం అమ్మవారి తొలిపూజలను జమీందారి వారసులు పూజలు నిర్వహించిన అనంతరం మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు దర్శించుకుని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఎంపిఎన్‌రెడ్డప్ప, తంబళ్ళపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి,పిఎంకే ముడా చైర్మన్ వెంకటరెడ్డియాదవ్, రాష్ట్రజానపదకళల అకాడమీ చైర్మన్ కొండవీటి నాగభూషణం,మున్సిపల్ చైర్మన్ అలీంబాషా,ఎంపిపి అక్కిసాని భాస్కరరెడ్డి, జడ్పీటిసి జ్ఞానప్రసన్న చంద్రారెడ్డియాదవ్, డిసిసిబి చైర్మన్ రెడ్డెమ్మ,బైరెడ్డిపల్లి కృష్ణమూర్తి,ఆర్టీసి యూనియన్ అధ్యక్షుడు జయరామరెడ్డి, ఎఎంసి చైర్మన్ నాగరాజరెడ్డి,మున్సిపల్ కమీషనర్ నర్సింహప్రసాద్, సిఐ మధుసూదనరెడ్డి,వైస్ చైర్మన్‌లు నాగేంద్ర,లలితమ్మ,మాజీఆవుల అమరేంద్ర, కౌన్సిలర్లు,కెసిటీవి అధినేత ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.పెల్లుబుకే భక్తివిశ్వాసాలకు, మతసామరస్యానికి పుంగనూరు గంగమ్మజాతర నిదర్శనంగా నిలుస్తోంది. మూడు శతాబ్దాల నుంచి ఏటా సాంప్రదాయబద్దంగా పుంగనూరులో జరిగే గంగజాతర జిల్లాలోనేకాక, కరా ్నటక, తమిళనాడు ప్రాంతాల నుంచి విశేషంగా భక్తులను ఆకర్షిస్తుంది. గంగజాతర సందర్భంగా అమ్మవారికి మొక్కుబడులు చెల్లింపు కార్యక్రమంలో కుల,మత వర్గ బేధం లేకుండా అన్ని వర్గాల ప్రజలు జాతరలో పాల్గొంటారు. మంగళవారం నుంచి ప్రారంభమైన గంగజాతరలో ఒకవైపు అమ్మవారి భక్తులు తమ భక్తి ప్రపత్తులను చాటుకొంటుండగా మరోవైపు అమ్మవారి జాతరలో వేలాదిగా తరలివచ్చిన గెరిగెల సమూహాలు ప్రజలకు ఊపిరులు బిగబట్టేలా చేశాయి. జాతర సందర్భంగా పట్టణంలో బస్టాండ్ నుంచి అమ్మవారి ఆలయం వరకు దుకాణాల ఏర్పాట్లో కర్నాటక, తమిళనాడు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వ్యాపారులు అంగళ్ళు పెట్టారు.

## ఇంటర్ విద్యార్థులు బాగా చదివి

# జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి

**విద్యార్థులు త్వరగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచన**

**-ఇంటర్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన కలెక్టర్**

తిరుపతిరూరల్, మార్చి14 ప్రభాతవార్త:



ఇంటర్మీడియట్ విద్యార్థులు బాగా చదివి, పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని కలెక్టర్ వెంకటరమణారెడ్డి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈనెల 15 నుండి ఎప్రిల్ 4వ తేదీ వరకు ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర పరీక్షలు జరగనున్నాయి. పరీక్షా సమయం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు ఉంటుందని, జిల్లోలో 58750 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు వ్రాయనున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు త్వరగా చేరుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటుతో పాటు దగ్గర్లో జిరాక్స్ సెంటర్లను కూడా మూసివేయడంతో పాటు 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్షల సమయంలో విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని, త్రాగునీరు వంటి మౌళిక సదుపాయాలు, అవసమున్నచోట్ల బస్సు సౌకర్యం వంటివి ఏర్పాటు, విద్యార్థులు చిన్న పొరపాట్లు కూడా చేయరాదన్నారు. ఇంటర్ విద్యార్థులకు మరోసారి కలెక్టర్ ఆల్ ది బెస్ట్ తెలిపారు.

## ప్రజలకు విలువలతో కూడిన వైద్య సేవలు అందించాలి

**- ఎ.పి. మెడికల్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు డా॥ ప్రసాద్‌రెడ్డి**



కుప్పం, మార్చి 14 ప్రభాతవార్త

వైద్యులు ప్రజలకు విలువలతో కూడిన నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఎ.పి. మెడికల్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు డా॥ ఎస్వీకె ప్రసాద్‌రెడ్డి సూచించారు. మంగళవారం కుప్పం పిఇఎస్ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ ఫైనలియర్ పాసై జూనియర్ వైద్యులుగా పనిచేస్తున్న వైద్య విద్యార్థులకు వైద్య విలువలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ డాక్టర్లు కోర్సు ముగిసిన అనంతరం వైద్యులుగా ప్రాక్టీస్ చేసే సమయంలో పాటించాల్సిన వైద్య విలువల గురించి వివరించారు. రోగుల పట్ల సేవాభావంతో మెలగాలన్నారు. రోగులు వైద్యులను ప్రాణాలు కాపాడే దేవుళ్లుగా భావిస్తారన్నారు. అలాంటి రోగుల పట్ల వైద్యులు కూడా అత్యంత స్నేహభావక పూర్వకంతో మాట్లాడి వైద్య సేవలు అందించాలన్నారు. వైద్యులు ఇచ్చే ధైర్యమే రోగులకు కొంత వ్యాధిని నయం చేస్తుందనే విషయం వైద్యులు మరువరాదన్నారు. ఈ సందర్భంగా రోగులతో మెలిగే విధానం, రోగి యొక్క వివరాల గోప్యత, సర్టిఫికేషన్ గురించి వివరించారు. అనంతరం జూనియర్ వైద్యులచే ప్రతిజ్ఞ చేయించారు. పిఇఎస్ వైద్య కళాశాల డీన్ మరియు ప్రిన్సిపాల్ డా॥ హెచ్‌ఆర్ కృష్ణారావు మాట్లాడుతూ పిఇఎస్‌లో వైద్య విద్యార్థులకు వైద్య విలువలపై అవగాహన కల్పించిన డా॥ ప్రసాద్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డా॥ సుజాత, జూనియర్ వైద్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ ప్రాజెక్టుకు రిషిత ఎంపిక

కుప్పం, మార్చి 14 ప్రభాతవార్త



ఇన్‌స్పైర్ మానక్ రాష్ట్రస్థాయి ప్రాజెక్టు ప్రదర్శన పోటీల్లో కుప్పం ఆదర్శ స్కూల్‌కు చెందిన రిషిత అనే విద్యార్థి చేపట్టిన ప్రాజెక్టు ఎంపికైంది. జిల్లా సా ్థయిలో మొత్తం 797ప్రాజెక్టులకు సంబంధించి ఢిల్లీ ఎన్‌ఐఎఫ్ వారు ఆన్‌లైన్ విధానంలో ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేశారు. ఈ ప్రాజెక్టులలో రిషిత చేపట్టిన డిజిటల్ హైడ్రాలజీ ప్రాజెక్టు రాష్ట్రస్థాయికి ఎంపికైంది. దీంతో పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ గాయత్రి, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి రిషితను

## ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

**-నేటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం**

తొట్టంబేడు, మార్చి 14 ప్రభాతవార్త

ఇక పరీక్షల టైం ప్రారంభమైంది. నేటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పట్టణంలో ఇంటర్ మీడియట్ పరీక్షా కేంద్రాలుగా ఎస్వీఎ బాలికల జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, ఎంజిఎం కళాశాల, విక్రమ్ జూనియర్ కళాశాల, కాసాగార్డెన్‌లోని గురుకుల పాఠశాలలను నిర్ణయించారు. మొత్తం 2300మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారు. పరీక్ష ఉదయం 9 నుంచి మద్యాహ్నం 12గంటల వరకు ఉంటుంది. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థుల సౌకార్యర్థం తాగునీరు, డస్కులసౌకర్యం, విద్యుత్ కల్పించడంతోపాటు పరీక్షా కేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఏడాదిలాగే జంబ్లింగ్ విధానంలో పరీక్షలు జరగనున్నాయి. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థుల సౌకర్యార్థం మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. విద్యార్థుల హాజరు 60శాతం ఉన్న వారికి కూడా ప్రభుత్వ నిబంధనలు అనుగుణంగా అదనపు రుసుము చెల్లించడం ద్వారా హాల్‌టిక్కెట్లు మంజూరు చేసినట్లు కళాశాల యాజమాన్యాలు వివరించాయి. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 8గంటలకంతా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సమయం మించి హాజరయ్యేవారిని అనుమతించే ప్రసక్తిలేదన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు నేటి నుంచి ప్రారంభంకాగా, ద్వితీయ సంవత్సరం పరీక్షలు రేపటి నుంచి ప్రారంభంకానున్నాయి. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షల టైం టైబుల్‌ను పరిశీలిస్తే ఈనెల 15న లాంగ్వేజి1 పేపర్-1, 17న ఇంగ్లీష్ పేపర్-1, 20న మ్యాథ్స్ పేపర్-1ఏ, బోటనీ పేపర్-1, సివిక్స్ పేపర్-1, 23న మ్యాథ్స్ పేపర్-1బి, జంతుశాస్త్రం పేపర్-1, చరిత్ర పేపర్-1, 25న ఫిజిక్స్ పేపర్-1, ఎకనామిక్స్ పేపర్-1, 28న కెమిస్ట్రీ పేపర్-1, కామర్స్ పేపర్-1, సోషియాలజీ పేపర్-1, ఫైన్ ఆర్ట్స్,మ్యూజిక్ పేపర్-1, 31న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-1, లాజిక్ పేపర్-1, బ్రైడ్‌ఓర్సు మ్యాథ్స్ పేపర్-1(బైపిసి విద్యార్థులకు మాత్రమే), ఎప్రిల్ 3 మోడరల్ లాంగ్వేజ్ పేపర్-1, జాగ్రఫీ పేపర్-1, ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఈనెల 16న సెకండ్ లాంగ్వేజ్ పేపర్-2, 18న ఇంగ్లీష్ పేపర్-2, 21న గణితం పేపర్-2ఎ, బోటనీ పేపర్-2, సివిక్స్ పేపర్-2, 24న గణితం పేపర్-2, జువాలజీ పేపర్-2, హిస్టరీ పేపర్-2, 27న ఫిజిక్స్ పేపర్-2, ఎకనామిక్స్ పేపర్-2, 29న కెమిస్ట్రీ పేపర్-2, కామర్స్ పేపర్2, సోషియాలజీ పేపర్ 2, ఫైన్ ఆర్ట్స్, మ్యూజిక్ పేపర్-2, ఏప్రిల్ 1న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ 2, లాజిక్ పేపర్ 2, బ్రిడ్జికోర్సు గణితం పేపర్ 2(బైపిసి విద్యార్థులకు మాత్రమే), ఏప్రిల్ 4న మోడరల్ లాంగ్వేజి పేపర్ 2, జాగ్రఫీ పేపర్-2 పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఉంటుందని పోలీసులు తెలిపారు.

## రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ

**-బిజెపి పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి**

తిరుపతి ప్రెస్‌క్లబ్,మార్చి 14 ప్రభాతవార్త:



రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యేలా సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యేతో పాటు నాయకులు వ్యవహరించారని బిజెపి పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు,ఎమ్మెల్సీ అభ్యర్థి సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు జి.భానుప్రకాష్‌రెడ్డి,సామంచి శ్రీనివాస్,రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ కోలా ఆనంద్‌కుమార్,నాయకులు డా॥శ్రీహరిరావు, వరప్రసాద్‌లతో కలిసి మాట్లాడుతూ సోమవారం జరిగిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తిరుపతిలోని 25 పోలింగ్ కేంద్రాలలోని బూత్‌లన్నీ వైసిపి నాయకులు ఆక్రమించుకుని వారు చేసిన దౌర్జన్య కాండ దేశం మొత్తం చూసిందన్నారు.ప్రజాస్వామ్యం అపహాస్యం అయ్యేలా పోలీసులు, అధికారులను అడ్డుపెట్టుకుని డిగ్రీ విద్యార్హత లేని వారితో దౌర్జన్యంగా వేలాది బోగస్ ఓట్లు వేసుకున్నారని,ఇది ప్రజాస్వామ్యానికి చీకటి రోజని అన్నారు. గతంలో తిరుపతిలో జరిగిన పార్లమెంట్ ఉప ఎన్నిక,టౌన్ బ్యాంక్ ఎన్నికలు,ఎంపిటిసి,జడ్పీటిసి ఎన్నికల్లో ఏ విధంగా అధికార పార్టీ నేతలు దొంగ ఓట్లు సృష్టించి అడ్డదారిలో గెలిచారో తెలుసు. సాక్షాత్తూ తిరుపతి ఎమ్మెల్యే పోలింగ్ బూత్‌లో కూర్చుని రిగ్గింగ్ చేయించడం బాధాకరమన్నారు. అనంతరం భానుప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో చదువుకున్న వారికి,చదువులేని వారికి వైసిపి ప్రభుత్వం సమ న్యాయం చేసిందని,దానికి నిదర్శనమే దొంగ ఓట్ల బాగోతమని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అధికారులందరూ అధికార పార్టీ తొత్తులుగా మారిపోయారని మండిపడ్డారు. తిరుపతిలో 25 పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వెబ్ కెమెరాల్లో రికార్డయిన పోలింగ్ సరళిని బయట పెడితే ఎవరు దొంగ ఓట్లు వేశారో,ఎవరు వేయించారో,ఎవరు దోషులో అంతా బయటొస్తుందన్నారు.బుధవారం రెండు పోలింగ్ కేంద్రాలలో జరిగే ఎన్నికల్లో సోమవారం అక్కడ ఎవరైతే డ్యూటీ చేశారో ఆ పోలీసులకు విధులు అప్పగించవద్దని డిమాండ్ చేశారు.

## తమిళనాడు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీసిటీ సందర్శన



సత్యవేడు, మార్చి 14,ప్రభాతవార్త:

తమిళనాడు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి రిటైర్డ్ ఐఎఎస్ రామమోహన రావు మంగళవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు స్వాగతం పలికి శ్రీసిటీ ప్రత్యేకతలను వివరించారు. శ్రీసిటీ వేగవంతమైన పురోగతిని ఆయన ప్రశంసించారు.

